

దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 287 | ది. 26-1-2026 | సోమవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 287 | Date : 26-1-2026 | Monday | Pages : 8 | Rs.1/- |


## గణతంత్ర వేడుకలలో డిప్యూటీ సీఎం దంపతులు



**అమరావతి,జనవరి 25 (వార్తాప్రభ) :** రాష్ట్ర రాజధాని అమరావతి పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించే గణతంత్ర వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, సతీమణి అన్నా కొణిదెల పాల్గొంటారు. ఈ రోజు సాయంత్రం మహారాష్ట్రలోని నాందేడ్ లో నిర్వహించిన గురు తేగ్ బహదూర్ షాహిది సమాగమంలో పాల్గొని అక్కడి నుంచి పవన్ కళ్యాణ్, అన్నా కొణిదెల గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు.

## బాధ్యతాయుత ఓటింగ్‌తోనే ప్రజాస్వామ్యం బలపడుతుంది - గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

### -తెలంగాణలో ఓటర్లు 3.39 కోట్లకు చేరారు: సీఈవో సి. సుధర్శన్ రెడ్డి






**హైదరాబాద్,జనవరి 25 (వార్తాప్రభ) :** బాధ్యతతో, అవగాహనతో ఓటు హక్కును వినియోగించినప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థలు బలంగా నిలుస్తాయని తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ స్పష్టం చేశారు. హైదరాబాద్?లోని రవీంద్రభారతిలో ఆదివారం నిర్వహించిన 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ ఏడాది థీమ్ "నా భారత్ -- నా ఓటు" పౌరులే భారత ప్రజాస్వామ్యానికి కేంద్రబిందువని స్పష్టంగా తెలియజేస్తోందని గవర్నర్ పేర్కొన్నారు. భారత ఎన్నికల సంఘం స్థాపనను గుర్తుచేసుకుంటూ ప్రతి ఏడాది జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం భారత ఎన్నికల సంఘానికి కల్పించిన స్వతంత్రత, నిష్పక్షపాతత్వమే స్వేచ్ఛాయుత, న్యాయసమ్మత ఎన్నికలకు పునాది అని గవర్నర్ అన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా గాంధీ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ సామాజిక ప్రజాస్వామ్యం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యం నిలవదని చెప్పారు. తెలంగాణలో ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు, అర్హులైన ఓటర్లకు హోమ్ ఓటింగ్, ఆధునిక సాంకేతికత వినియోగం ద్వారా ఎన్నికలు మరింత సమగ్రంగా మారాయని ప్రశంసించారు. జూబ్లీహిల్స్ (61) అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికను డ్రోన్ నిఘా, పోలీసు సమన్వయంతో ప్రశాంతంగా నిర్వహించిన తీరును అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సి. సుధర్శన్ రెడ్డి రాష్ట్రంలో ప్రస్తుతం 33 జిల్లాల్లోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 3.39 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇందుకోసం 35,895 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఓటర్లలో 1.68 కోట్ల మంది పురుషులు, 1.70 కోట్ల మంది మహిళలు, 2,890 మంది ట్రాన్స్‌జెండర్‌లు ఉన్నారని, గత జాతీయ ఓటర్ల దినోత్సవం నుంచి ఇప్పటివరకు సుమారు 3.93 లక్షల మంది కొత్త ఓటర్లు జాబితాలో చేరినట్లు వెల్లడించారు. యువ ఓటర్లు, సీనియర్ సిటిజన్ల నమోదు గణనీయంగా పెరిగిందని తెలిపారు. ఓటరు జాబితా సవరణ లక్ష్యం నిజమైన ఓటర్ల తొలగింపు కాదని, ద్వంద్వ, అనర్హ నమోదుల తొలగింపేనని స్పష్టం చేశారు. బూత్ లెవల్ అధికారులకు గౌరవ వేతనం పెంపు, ఏడాదికి నాలుగు అర్హత తేదీలు, ఈసినెట్ ద్వారా ఆన్‌లైన్ సేవలు వంటి ఎన్నికల సంఘ సంస్కరణలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ శ్రీమతి ఐ. రాణి కుముదిని, అదనపు సీఈవో వాసం వెంకటేశ్వర్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్, డిప్యూటీ సీఈవో హరిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధిలో ఎంపీల భాగస్వామ్యం కీలకం

- కేంద్ర నిధులతో నియోజకవర్గాల అభివృద్ధిపై దృష్టి పెట్టండి
- ఏపీ అభివృద్ధికి నల్లమల సాగర్, పూర్వోదయ ముఖ్యం
- బడ్జెట్ సెషన్‌లోనే అమరావతి రాజధానిగా రాజముద్ర
- జిల్లాల కలెక్టర్ల సదస్సుకూ ఎంపీల వర్చువల్ హాజరు
- టీడీపీపీ సమావేశంలో ఎంపీలకు సీఎం చంద్రబాబు నిర్దేశం



**అమరావతి,జనవరి 25 (వార్తాప్రభ) :** రాష్ట్రాభివృద్ధిలో ఎంపీల భాగస్వామ్యం కీలకంగా ఉండాలని, మన రాష్ట్రానికి ఇంకేం సాధించవచ్చనే దానిపై ఆలోచించి నిధులను రాబట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టీడీపీ ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. తమ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధికి అవకాశాలు, సమస్యల పరిష్కారాలపై దృష్టి పెట్టాలన్నారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన టీడీపీపీ సమావేశం జరిగింది. జనవరి 28 నుంచి ఏప్రిల్ 2 వరకు జరిగే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావించాల్సిన అంశాలు... కేంద్రంతో జరపాల్సిన సంప్రదింపులు వంటి అంశాలపై సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశానికి టీడీపీ లోక్ సభ, రాజ్యసభ ఎంపీలు, మంత్రి లోకేష్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు హాజరయ్యారు. కేంద్రంలోని వివిధ మంత్రిత్వ శాఖలతో సంప్రదింపులు జరపడానికి ఎంపీలకు కొన్ని శాఖలను అప్పజెప్పామని... ఆయా శాఖలకు సంబంధించి ఏపీలో జరుగుతున్న కార్యక్రమాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ఈ మేరకు మంత్రులు, సెక్రటరీలతో మాట్లాడాలని అన్నారు. కేంద్రంతో సంప్రదింపులు జరపాల్సిన సమయాల్లో ఆయా శాఖలకు సంబంధించి కేంద్రంలో ఉన్న ప్రతినిధులతో మాట్లాడి.. రాష్ట్రానికి మేలు జరిగేలా పనులను, నిధులను సాధించాల్సిన బాధ్యతను ఎంపీలు తీసుకోవాలని సీఎం చెప్పారు. రాష్ట్ర అంశాలపై అవగాహన పెంచుకునేందుకు ఫిబ్రవరిలో జరిగే కలెక్టర్ల సదస్సులో ఎంపీలు అందరూ వర్చువల్?గా పాల్గొనాలని స్పష్టం చేశారు. వెనకబడిన ఉత్తరాంధ్ర-రాయలసీమ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజ్, పూర్వోదయ పథకం, పోలవరం-నల్లమల సాగర్... ఈ మూడింటిని ప్రాధాన్యతాంశాలుగా తీసుకోవాలన్నారు. అలాగే ఏపీ రాజధానిగా అమరావతికి చట్టబద్దత కల్పిస్తూ ఈ సెషన్లోనే బిల్లు పెట్టనున్నారని... దీనిపై కేంద్రంలోని సంబంధిత మంత్రి, అధికారులతో టచ్ లో ఉండాలని సీఎం సూచించారు. వీటితో పాటు.. ఎన్డీఏ ప్రభుత్వం ఏపీలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందనే అంశాలను పార్లమెంటులో వివిధ సందర్భాల్లో ప్రస్తావించాలని సూచించారు. సభలో టీడీపీకి చెందిన ఎంపీలందరూ మాట్లాడాలని, సమస్యలు ఉత్పన్నమైనా పట్టు వదలకుండా ప్రయత్నించాలని ముఖ్యమంత్రి సూచించారు.

**వివాదాలు వద్దు... నీళ్లు కావాలి..** కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెడుతున్న క్రమంలో ఏపీ ప్రాజెక్టులకు నిధులు కేటాయించేలా చూడాలని ఎంపీలకు సీఎం సూచించారు. పోలవరం ప్రాజెక్టుకు తాజా అంచనాలు ఇచ్చామని సీఎం సమావేశంలో ప్రస్తావించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో పాటు... ఆర్ అండ్ ఆర్ పూర్తి చేయాలని... దీనికి సంబంధించి రూ.12,000 కోట్లు ఇంకా కేంద్రం నుంచి రావాలని చెప్పారు. 2027 జూన్?లో జరిగే గోదావరి పుష్కరాల లోపు పోలవరం నిర్మాణం పూర్తి చేయగలిగితే బావుంటుంది.

## నాందేడ్ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

- ప్రభుత్వ అతిథి హోదాలో స్వాగతించిన మహారాష్ట్ర ప్రభుత్వం
- శ్రీ గురు తేగ్ బహదూర్ సింగ్ 350వ ఆత్మార్పణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పవన్ కళ్యాణ్



**నాందేడ్/అమరావతి, జనవరి 25 (వార్తాప్రభ) :** ప్రముఖ సిక్కు గురువు శ్రీ గురు తేగ్ బహదూర్ సింగ్ 350వ ఆత్మార్పణ దినోత్సవం వేడుకల్లో పాల్గొనేందుకు నాందేడ్ విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని ప్రభుత్వ అతిథిగా మహారాష్ట్ర సర్కార్ స్వాగతం పలికింది. నాందేడ్ లోని శ్రీ గురు గోవింద్ సింగ్ విమానాశ్రయంలో మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, రాజ్యసభ సభ్యులు అశోక్ చవాన్, ఆయన కుమార్తె భోకార్ శాసన సభ్యురాలు జయ చవాన్, శాసన మండలి సభ్యులు రాజార్ కర్, నాందేడ్ జిల్లా కలెక్టర్ రాహుల్ ఖరడ్లే తదితరులు పవన్ కళ్యాణ్ కి ఘనంగా స్వాగతం పలికారు. బస దగ్గర నాందేడ్ జిల్లా ఇంఛార్జ్ మంత్రి అజిత్ సావే, రాజ్యసభ సభ్యులు అజిత్ గోప్ చడే, ఆర్.ఎస్.ఎస్. ప్రముఖులు రాజేంద్ర కోడగే తదితరులు పవన్ కళ్యాణ్ ని స్వాగతించారు.

## సీఎం సంస్కరణలతోనే డిస్కంలకు దేశస్థాయిలో మెరుగైన రేటింగ్‌లు

### -విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



**అమరావతి,జనవరి 25 (వార్తాప్రభ) :** వైసీపీ హయాంలో నిర్వీర్యమైన రాష్ట్ర విద్యుత్ వ్యవస్థకు కూటమి ప్రభుత్వం పునర్జీవనం పోసిందని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చేపట్టిన సమగ్ర విద్యుత్ సంస్కరణల ఫలితంగానే రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) దేశ స్థాయిలో మెరుగైన రేటింగ్?లు సాధించాయని మంత్రి తెలిపారు. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ విడుదల చేసిన తాజా వార్షిక నివేదికలో రాష్ట్ర డిస్కంల పనితీరుకు ఉన్నత రేటింగ్?లు లభించడంపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం విద్యుత్ రంగాన్ని నాశనం చేసిందని, అప్పుల ఊబిలో ముంచి డిస్కంలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ రంగంపై ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి గుర్తు చేశారు. సాంకేతిక, వాణిజ్య నష్టాలను గణనీయంగా తగ్గించడం, విద్యుత్ బిల్లుల వసూలు సామర్థ్యాన్ని పెంచడం, అలాగే రాష్ట్ర ప్రభుత్వం నుంచి సబ్సిడీలను జాప్యం లేకుండా విడుదల చేయడం వంటి చర్యలతో డిస్కంల పనితీరు మెరుగుపడిందని తెలిపారు. ఇవే దేశ స్థాయిలో రేటింగ్‌లు పెరగడానికి కారణమని స్పష్టం చేశారు. ఈ విజయానికి కారణమైన విద్యుత్ శాఖ ఉద్యోగులు, ఇంజినీర్లు, ఫీల్డ్ సిబ్బందిని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రజాస్వామ్య పటిష్టతకు ఓటు హక్కు వినియోగమే బలమైన పునాది

- ఓటు వేయడం కేవలం హక్కు మాత్రమే కాదు.. ప్రతి పౌరుడి బాధ్యత
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్






**విజయవాడ,జనవరి 25 (వార్తాప్రభ) :** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హత కలిగిన ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ తెలిపారు. స్థానిక తుమ్మల పల్లి కళాక్షేత్రం లో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ హాజరై మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. భారత ఎన్నికల సంఘం 1950, జనవరి 25న స్థాపించబడిన ప్రకారం ఈ రోజున నిర్వహిస్తామన్నారు. ఓటింగ్ ప్రక్రియలో పౌరుల భాగస్వామ్యాన్ని పెంచడం, ముఖ్యంగా యువ ఓటర్లను ప్రోత్సహించడం మరియు వారి హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పించడం ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ ఏడాది "నా భారత్ – నా ఓటు" (మై ఇండియా మై వోట్) థీమ్ తో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఓటు వేయడం కేవలం ఒక హక్కు మాత్రమే కాదు...ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. ప్రతి ఓటు ప్రజాస్వామ్య భారత నిర్మాణానికి బలమైన పునాది వేస్తుందన్నారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని, దీని బలం పౌరుల భాగస్వామ్యంలోనే ఉందన్నారు. 18 ఏళ్లు నిండిన అర్హులైన ప్రతి పౌరుడిని ఓటరుగా నమోదు చేసి, వారికి ఓటరు గుర్తింపు కార్డులు అందించేందుకు ఎన్నికల సంఘం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఓటు కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం కట్టుబడి ఉందని తెలిపారు. ముఖ్యంగా యువత ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన పెంచుకొని, ఎన్నికల్లో చురుగ్గా పాల్గొనాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ పిలుపునిచ్చారు. చీఫ్ ఎలక్టోరల్ అధికారి వివేక్ యాదవ్ మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం అక్టోబర్ 1950 లో స్థాపించబడిన సందర్భంగా ప్రతి సంవత్సరం జనవరి 25 న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. గతంలో ఓటరుగా నమోదు చేసుకోవడానికి కేవలం జనవరి 1వ తేదీని మాత్రమే ప్రామాణికంగా తీసుకునేవారు. ఇప్పుడు కొత్త చట్టం ప్రకారం, 18 ఏళ్లు నిండిన వారు సంవత్సరంలో నాలుగు తేదీలలో (జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1) ఓటరుగా నమోదు చేసుకోవచ్చన్నారు. కొత్త ఓటర్లు ఆన్?లైన్ ద్వారా లేదా సంబంధిత బి.ఎల్.ఓ (బి ఎల్ ఓ) ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఫారం-8 (ఖీశీతీఎ-8) ద్వారా తమ చిరునామాను మార్చుకోవచ్చన్నారు. కేవలం ఎపిక్ (EPIC) కార్డ్ ఉండటం వల్ల ఓటు వేసే హక్కు రాదని,. ఓటరు జాబితాలో మీ పేరు ఉందో లేదో సీఈఓ (జజుూ) వెబ్‌సైట్?లో తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలన్నారు. యువతను ప్రోత్సహించడానికి ఎన్నికల సంఘం పాఠశాలలు, కళాశాలల్లో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్?లు, పోలింగ్ స్టేషన్లు, పాఠశాలలు వద్ద ఓటర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందని చీఫ్ ఎలక్టోరల్ అధికారి వివేక్ యాదవ్ తెలిపారు. మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ మాట్లాడుతూ.. ఓటు వేయడం అనేది ఆర్టికల్ 19 ప్రకారం లభించే భావ ప్రకటన, వ్యక్తిగత స్వేచ్ఛలో భాగమని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందన్నారు. ఎన్నికల సమయంలో 'మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్' (ఎన్నికల నియమావళి) ని ఎటువంటి రాజీ లేకుండా పారదర్శకంగా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లపై ఉందన్నారు. పౌరుల్లో ఎటువంటి భయం లేదా నిర్బంధం లేకుండా ఓటు వేసేలా కలెక్టర్లు పటిష్టమైన వాతావరణాన్ని కల్పించాలన్నారు. ఒక వ్యక్తి సాధారణంగా ఎక్కడ నివసిస్తుంటే అక్కడ ఓటు హక్కు కల్పించాలన్నారు. ఒక వ్యక్తి పుట్టిన చోటు, ఉద్యోగం చేసే చోటు వేర్వేరుగా ఉండవచ్చు, కాబట్టి ఓటు ఎక్కడ ఉండాలో నిర్ణయించుకునే స్వేచ్ఛను ఓటరుకు ఇవ్వాలన్నారు.


ప్రమాదాలు జరుగుతున్నా... పట్టించుకోరా....?
- కోడూరులో ప్రమాదాలకు నిలయంగా మారిన ఆర్ అండ్ బి రహదారి - 8లో


## జెవి కాలనీలో అక్రమ నిర్మాణం
## స్లాబుల కూల్చివేత







**శేరిలింగంపల్లి,జనవరి 25 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోగల జెవి కాలనీలో అనుమతులు లేకుండా చేపట్టిన అక్రమ నిర్మాణాలపై జీహెచ్ఎంసీ అధికారులు చర్యలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అదనపు స్లాబులను అధికారులు కూల్చివేశారు. ముందస్తు నోటీసులు జారీ చేసినప్పటికీ యజమానులు స్పందించకపోవడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. భవిష్యత్తులోనూ అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.


గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
సురేష్ కమ్యూనికేషన్స్
Digital India Power To Empower
CSC Your Trusted Neighbourhood Kiosk

- పాన్ కార్డు, పాస్‌పోర్టు
- డ్రైవింగ్ లైసెన్స్ స్లాట్ బుకింగ్స్
- మనీ ట్రాన్స్‌ఫర్, మనీ విత్‌డ్రా
- ఆర్.టి.ఎ సర్వీసెస్
- జి.యన్.యం, బి.ఎస్సీ
- ఎ.ఎన్.యం రిజిస్ట్రేషన్, & రెన్యూవల్
- రైల్వే టికెట్లు బస్ టిక్కెట్లు రిజర్వేషన్
- బైక్, కారు, ఆటో, ఇన్సూరెన్స్,
- ఆన్‌లైన్ జాబ్ & ఎగ్జామ్ అప్లికేషన్స్
- లైఫ్ సర్టిఫికెట్లు

Bank of Baroda BC point




డోర్ నెం. 14-5-16, లేపాక్షి ఎదురుగా, గాంధీనగర్, విజయవాడ - 03

# ఘనంగా సూర్య లక్ష్మీనారాయణ స్వామివారి పూజలు





**విసన్నపేట,జనవరి 25 (వార్తాప్రభ) :** స్థానిక మండల పరిధిలో నరసాపురం గ్రామంలో శ్రీ సూర్య లక్ష్మీనారాయణ దేవాలయంలో రథసప్తమి సందర్భంగా శ్రీ సూర్యనారాయణుడికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించేందుకు వేకువ జాము నుండి భక్తులు పోటెత్తారు. భారతదేశంలో ఒడిశాలో కోణార్క్ సూర్యదేవాలయం, ఏపీలో అరసవెల్లి సూర్య దేవాలయం, ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలంలోని నరసాపురం శ్రీ సూర్య లక్ష్మీనారాయణ దేవాలయం ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు యాత్ర స్థలంగా మారటం ద్వారకాతిరుమల ( చిన్న తిరుపతి) వెంకటేశ్వర స్వామిని దర్శించుకునే భక్తులు నరసాపురం సూర్య లక్ష్మీనారాయణ స్వామివారిని కూడా దర్శించుకోవడం ఇది కూడా ఒక యాత్ర స్థలంగా మారినట్లు పి ఫోర్ మార్గదర్శి అవార్డు గ్రహీత ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు ఆలయ ధర్మకర్త గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలియజేశారు.

# దైవం ముందు రాజకీయం తలవంచి నమస్కరించింది..

## సంప్రదాయం గౌరవించి సంస్కారం పల్లవించింది..









గుడివాడ జగన్నాథపురం పాటిమీద వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం జనవరి 23 శుక్రవారం సాయంత్రం అంగరంగ వైభవంగా జరిగింది. పూర్తిగా పార్టీ పెద్దలంతా కలిసి పాల్గొన్న ఈ భారీ కార్యక్రమం ఆలయం వేదికగా జరుగుతున్న సమయంలో సభా నిర్వహణ చేసే సందర్భంలో ఒక ప్రశ్న ఎదురైంది. కలియుగ దైవం సన్నిధిలో ఆయనను తప్ప అన్యులను స్తుతించుట ధర్మమా కాదు. మరి రాజకీయ నాయకులతో అభిమానులతో.. అలాగే కిక్కిరిసిన భక్తులతో పోటెత్తిన ఆ సభను భిన్నంగా నడపవలెను కదా!! దానికి పెద్దలు సోమసుందరం గారు ఔనని వత్తాసు పలికారు.

**దానితో సభ తీరు తెన్నులు మార్చుకోక తప్పలేదు..**

శాసనసభ్యులు వెనిగండ్ల రాము, రాష్ట్ర గిడ్డంగులు సంస్థ చైర్మన్ రావి వేంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్ చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుండిమెడ రాఘవేంద్రరావు, జగన్మోహనరావు, లింగం ప్రసాదరావు దేవస్థానం నూతన చైర్మన్ లింగం చిట్టిబాబు ఇతర తెలుగు దేశం పార్టీ శ్రేణులు కొలువు తీరిన సభలో సూటిగా నిర్మొహమాటంగా " స్వామి ఆలయంలో పొగడ్తలు లేవు" అని సభా ముఖంగా ప్రకటించటం జరిగింది. అది మంచి పని అని అంగీకరిస్తూ...దైవం ముందు రాజకీయం తలవంచి నమస్కరించింది.. దానితో ఎక్కడ నెగ్గాలో కాదు... ఎక్కడ తగ్గాలో తెలిసిన వారే నిజమైన నాయకులు అని నిరూపిస్తూ వక్తలందరూ రెండు మూడు నిముషాలకే ప్రసంగాలు ముగించారు. అందరికీ ఆనందకరమైన వినోదకరమైన ప్రస్తావన ఏమిటంటే... ఎవరినీ ఇక్కడ పొగడకూడదు అనే మాట చెప్తూ తమ ప్రసంగాన్ని ప్రారంభించటమో...ముగించడమో వక్తలు చేస్తుంటే... రాజకీయ కోలాహలం అణిగిపోయి భక్తి శ్రద్ధలతో ప్రతి క్షణం చెప్తున్న విశేషాలు నిశ్శబ్దంగా వినడం ప్రేక్షకుల వంతు అయింది. ఆ సందర్భంలో ఇక్కడ మీ వ్యక్తిగత విషయాలు కూడా పక్కవారితో మాట్లాడరాదు స్వామి సన్నిధికదా! అనే సందేశం కూడా ఇవ్వడం జరిగింది. ఇక చీమ చిటుక్కుమన్నా వినిపించేంత నిశ్శబ్దం. నిజంగా ఒక రాజకీయ సభ అంత క్రమశిక్షణతో మెలుగుతుందా అంటే... చెప్పే విధంగా చెబితే... సంప్రదాయం సంస్కృతి తెలిసిన నాయకులు ఉంటే కార్యకర్తలు కూడా క్రమశిక్షణగా ఉండగలరు అనే సందేశం రాత్రి జరిగిన సభలో ప్రత్యక్షంగా తెలుగు దేశం శాసనసభ్యులు వెనిగండ్ల రాము ఆచరించి చూపించారు. ఆయన కూడా ఎవరిని పొగడరాదు... అంటూ మాటలు ప్రారంభించి... అంతకు క్రితం...సభలో ఈ ఆలయాన్ని అందరూ నిశితంగా పరిశీలించండి..మన పెద్దలు.. వారు చేసిన కృషి కనిపిస్తుంది.... అని చెప్పిన మాటను ఆయన ఆచరించారు. అప్పుడు ఆయనకు కనిపించింది దేవాలయం అంతటా చిత్రించిన వేంకటేశ్వర స్వామి ఆవిర్భావ చిత్ర మాలిక. అవి వెలిసి పోయిన వైనాన్ని ఆయన పట్టుకున్నారు. అంత గొప్ప చిత్రాలు... అన్ని గొప్ప చిత్రాలు...మనుషులే వేశారా? అని అడిగారు. ఔననీ!! 1980 దశకంలో వేశారని అర్చక స్వాములు గోపాలా చార్యులు చెప్పారు. అయితే అవి మళ్ళీ వేసేలా చర్యలు తీసుకోవాలని, అలాగే టిటిడి చైర్మన్ వ్యక్తిగత మిత్రులు కనుక 15 రోజుల్లో ఈ గుడికి ఏఏ నిధులు కావాలో లెక్కించి చెబితే వస్తాయని చైర్మన్ లింగం చిట్టిబాబు, ట్రస్ట్ సభ్యులు, ఇవో వేణు గోపాలరావు లను కోరారు. ఒక రాజకీయ సభ ఒక విశిష్ట సభగా మారిన సంతృప్తితో వస్తుంటే... మహిళాలోకం ఆత్మీయంగా పలకరించారు. పరిచయం లేని వారు కూడా ఎంత మంచి మాటలు చెప్పారు ... అని ఆపి అడుగుతుంటే ఆహ్వానించిన చైర్మన్ చిట్టిబాబు గారు ఆయన సతీమణి, వారి పెద్దన్నయ్య గారు, ఇతర బంధువులు స్నేహితులు ఆనందంగా వీడ్కోలు అందిస్తుంటే... అంతా విష్ణు మాయ కాదూ!! నాదారిన నేను స్కూలు కెళ్ళి వచ్చి భార్యతో బజారు పనులు చూసుకుంటుంటే.... ఏమిటి మీరు రాలేదని చిట్టిబాబు గారి ఫోన్ అంటూ రంగనాథ్ గారు అడిగి పంపిస్తే...తన గుడిలోకి నన్ను రప్పించుకుని... నాకు రాజకీయ నైవేద్యాలు మంత్రాలు వద్దురా బాబుగా.. నాకు ప్రశాంతత చేకూర్చే సభను నడుపు అని..ఆ గోవిందుడు లాక్కెళ్లినట్లైంది... చెప్పిన మాట విని రాజకీయ నాయకులు గౌరవించారు గనుక సరిపోయింది... లేకపోతే.. స్వామి వారు సైలెంట్ గా గుళ్ళో చిద్విలాసం ఫోజులో అలాగే గమ్మున కూర్చుంటారు.. తిట్లు శాపనార్థాలు జనాలు మనకు నైవేద్యం పెడతారు. అది చూసి అప్పుడు కూడా ఆయన నవ్వుకుంటూనే ఫోజు పెడతారు.. ఆయనదేం పోయింది.. అందుకే నేను కూడా నాదేం లేదు నాయనా.. అంతా ఆ గోవిందుడి దే అని ఆఖరులో గోవిందా గోవింద!! అని అందరితో రెండు సార్లు పలికించి...ప్రసాదం కూడా తీసుకోకుండా... తామరాకు మీద నీటి బొట్టులా వచ్చేశా..

**గుడివాడ పెద్ద లందరికీ ధన్యవాదాలు..**

**–డాక్టర్ ఎమ్మెస్వీ సత్యనారాయణ బాబు ( కపర్ది)**
**సభా వాగ్భూషణ, క్రియేటర్**
**" ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్"...**

# రథసప్తమి అనంతరం కాలమర్పు...
# తగు జాగ్రత్తలు అవసరం పుట్టి కృష్ణప్రసాద్ యాదవ్



**పెడన,జనవరి 25 (వార్తాప్రభ) :** రథసప్తమి తర్వాతే చాలా మందికి జబ్బులు మొదలవుతాయి అనే విషయం మన పెద్దలు ముందే గమనించారు. ఇది భక్తి కథ కాదు కాలమార్పు ప్రభావం ఈ సమయం చలికాలం నుంచి ఎండాకాలానికి మారే ఋతుసంధి కాలం. ఉదయం చల్లగా పగలు వేడిగా ఉంటుంది. ఈ మార్పును శరీరం వెంటనే తట్టుకోలేక రోగనిరోధక శక్తి తగ్గుతుంది. ఈ సమయంలో శరీరంలో వేడి పెరుగుతుంది. రక్తం వేడెక్కుతుంది. జీర్ణశక్తి సరిగా పనిచేయదు. అందుకే చర్మ దురదలు పుండ్లు కళ్ల మంట తలనొప్పి జ్వరాలు వైరల్ ఫీవర్ లాంటి సమస్యలు ఎక్కువగా వస్తాయి. అందుకే రథసప్తమి రోజున జిల్లేడు ఆకులు చిక్కుడు ఆకులు చెరకు లాంటి వాటిని ఉపయోగించారు. ఇవన్నీ శరీర వేడిని తగ్గించే సహజ ఔషధ గుణాలు ఉన్న మొక్కలు. మనవాళు దేవుడు పేరుతో చెప్పినా అసలు ఉద్దేశం మాత్రం ప్రజల ఆరోగ్యం. వైద్యం అందుబాటులో లేని కాలంలో కాలమార్పు జబ్బుల నుంచి ప్రజలను కాపాడేందుకు ఒక హెచ్చరిక దినంగా రథసప్తమిని పెట్టారు. అందుకే రథసప్తమి అంటే అంధవిశ్వాసం కాదు జీవన విజ్ఞానం. రథసప్తమి తర్వాత చలికాలం ముగిసి ఎండాకాలం మొదలవుతుంది. ఈ సమయంలో శరీరంలో వేడి పెరుగుతుంది కాబట్టి ఆహారం కూడా మారాలి. ఇప్పటి నుంచి తేలికగా జీర్ణమయ్యే ఆహారం తినడం మంచిది. ఉడికించిన అన్నం లేదా అన్నం జావ పెసరపప్పు మినపపప్పు తక్కువ మోతాదులో కూరగాయల్లో సొరకాయ సొరకాయ పొట్టు తీసి వండినది బీరకాయ దోసకాయ కాకరకాయ పొట్లకాయ టిండా వంకాయ తక్కువగా ఆకుకూరల్లో తోటకూర బచ్చలి కూర చుక్కకూర పండ్లలో బొప్పాయి ఆపిల్ నారింజ మోసంబి పుచ్చకాయ మజ్జిగ రోజుకు ఒకసారి కొబ్బరి నీరు వారానికి రెండు మూడు సార్లు నీరు ఎక్కువగా తాగాలి దాహం లేకపోయినా కొంచెం కొంచెంగా తాగాలి ఇప్పటి నుంచి తగ్గించాల్సినవి బిర్యానీ ఫ్రై ఐటమ్స్ ఎక్కువ కారాలు మసాలాలు చలికాలం స్టైల్ నూనె వంటలు బేకరీ పదార్థాలు కోల్డ్ డ్రింక్స్ ఈ కాలంలో ఆహారం మందు లాంటిది. తక్కువ తింటే బలం తగ్గదు. ఎక్కువ తింటే జబ్బు మొదలవుతుంది. మన ఋషులు మునులు అందుకే చెప్పారు కాలం మారితే ఆహారం మారాలి. ఇది అంధవిశ్వాసం కాదు శరీరాన్ని కాపాడుకునే జ్ఞానం.

# ఓటు అనే వజ్రాయుధాన్ని సరి అయిన రీతిలో వినియోగించాలి - ఎస్ ఐ అర్జునరాజు




**విస్సన్నపేట,జనవరి 25 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని నరసాపురం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో ఎస్ఐ అర్జున రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ అనంతరం మార్గదర్శి అవార్డు గ్రహీత ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు సౌజన్యంతో సీనియర్ ఓటర్లను పట్టు శాలువాలు పూలదండలతో సన్మానించి దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మాట్లాడుతూ ఓటు హక్కు అనేది మన రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధమని ప్రజాస్వామ్యాన్ని బలపరచడం కోసం ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకోవాలని అందరికీ జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్గదర్శి అవార్డు గ్రహీత ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు సుబ్రహ్మణ్యేశ్వర రావు గోటేటి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ సూర్య లక్ష్మీనారాయణ స్వామివారిని దర్శించుకున్న ఎస్ఐ అర్జున రాజు



**విస్సన్నపేట,జనవరి 25 (వార్తాప్రభ) :** రథసప్తమి సందర్భంగా ఎస్ఐ అర్జున రాజు నరసాపురం శ్రీ సూర్య లక్ష్మీనారాయణ స్వామివారి ఆలయంలో సూర్య నారాయణుడిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.

# తాత కుంట్ల సర్పంచికి నివాళులర్పించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి



**విసన్నపేట,జనవరి 25 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని తాతకుంట్ల గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరరావు హార్ట్ ఎటాక్ తో మరణించడంతో ఆయన పార్థివ దేహానికి వైసీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి పూలదండ వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళిత సామాజిక వర్గ సర్పంచ్ గా వెంకటేశ్వరరావు విశేష సేవలు అందించారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి భరోసాగా ఉండేవారు అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తానంకి రాంబాబు,ఎంపీపీ గద్దల మల్లయ్య, లీగల్ సెల్ జిల్లా కార్యదర్శి సిరసాని ప్రకాష్, మేధావుల సంఘం నాయకులు అనసాని లాలయ్య, విస్సన్నపేట పట్టణ అధ్యక్షులు ఎన్వి కుటుంబరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాలిషా, వార్డ్ మెంబర్ పిల్లి రాజేష్, సాధుపాటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లకై అన్ని శాఖల అధికారులతో 28న సర్వసభ్య సమావేశం.. శింగనపల్లి



**కృత్తివెన్ను,జనవరి 25 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా కృత్తివెన్ను మండలం కృత్తివెన్ను గుడిదెబ్బలో స్వయంభోగా కొలువైన శ్రీ దుర్గా పార్వతీ సమేత శ్రీ నాగేశ్వర స్వామి వారు మరియు శ్రీ రమా సహిత శ్రీ సత్యనారాయణ స్వామి వార్ల మహాశివరాత్రి మహోత్సవాలు ఫిబ్రవరి 14వ తేదీ నుండి 18 వ తేదీ నిర్వహించుటకు ముందస్తు ఏర్పాటు గురించి మండల స్థాయి అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో స్థానిక కృత్తివెన్ను తాసిల్దార్ శశి కుమార్ అధ్యక్షతన ఆలయ కార్యనిర్వహణ అధికారి శింగనపల్లి శ్రీనివాసరావు నిర్వహణలో చేకూరి వెంకట్రావు చైర్మన్ పర్యవేక్షణలో ఈనెల 28వ తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు స్వామివారి సన్నిధిలో సమీక్షా సమావేశం నిర్వహించబడును. ఈ సమావేశమునకు స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు ఆలయ ధర్మకర్తలు యావన్మంది భక్తులు ఆయా గ్రామాల ప్రముఖులు మరియు కృత్తివెన్ను గ్రామ ప్రముఖులు పాల్గొను ముందస్తు ఏర్పాట్లు విషయంలో మహాశివరాత్రి మహోత్సవాలు విజయవంతం చేయటకు తగు సూచనలు సలహాలు, సహాయ సహకారములు అందిచాలని ఈ ఓ చైర్మన్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు

# సీనియర్ సిటిజన్ లను గౌరవించిన తెలుగు తమ్ముళ్లు



**విస్సన్నపేట,జనవరి 25 (వార్తాప్రభ) :** స్థానిక మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా సీనియర్ సిటిజన్లను తెలుగు తమ్ముళ్లు పట్టు శాలువాలుతో సన్మానించి గౌరవించారు.

# ఓటు అనేది హక్కు మాత్రమే కాదు..బాధ్యత




**హనుమాన్ జంక్షన్,జనవరి 25 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాలతో గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సూచనలతో కృష్ణాజిల్లా, బాపులపాడు మండలంలోని, రంగన్నగూడెం గ్రామంలోని కమ్యూనిటీ హాలులో ఈరోజు ఉదయం గ్రామ రెవిన్యూ అధికారి, బి.ఎల్.ఓ. ల ఆధ్వర్యంలో 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో 80 సంవత్సరాలు వయస్సు దాటిన వయోవృద్ధులు తుమ్మల దశరథ రామయ్య, దేవరకొండ పామిధత్ తదితరులను ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, ఎం.పి.టి.సి. సభ్యులు పుసులూరు లక్ష్మినారాయణ, గ్రామ రెవిన్యూ అధికారి ఎస్.సుబ్బయ్య తదితరులు పూలమాలలు వేసి దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. ఇదే కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రముఖులచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మొవ్వ వెంకటేశ్వర చౌదరి, కసుకుర్తి రామాంజనేయ చౌదరి, టీడీపీ బి.ఎల్.ఏ. కసుకుర్తి వేణుబాబు, అలుగుల ఆనందబాబు, కొల్లి సత్యనారాయణ, బి.ఎల్.ఓ లు మందపాటి శ్యామల, వి.ఆర్.ఏ. నక్కా అనుకీర్తి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవం లో సీనియర్ సిటిజన్ లకు ఘన సన్మానం



**విస్సన్నపేట,జనవరి 25 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో శ్రీ కావలి శంకరరావు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా సీనియర్ సిటిజన్ లకు ఘన సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కుక్కడపు వెంకట నాగేశ్వరరావు, మండల తహసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మామిడి తోరణాలు విఘ్నేశ్వర పూజతో ప్రారంభమైన భావనారుషి కళ్యాణసంబరాలు



**విస్సన్నపేట,జనవరి 25 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో శ్రీ భద్రవతీ సమేత శ్రీ భావన రుషి కళ్యాణ మహోత్సవ సంబరాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం మామిడి తోరణాలు ఏర్పాటు విఘ్నేశ్వర పూజ తో ప్రారంభమయ్యాయి. చల్లని సాయం సంధ్య వేళలో హోమశీ కార్యక్రమం నారసాల ఏర్పాటు ఖడ్గాలు చదువుట తదితర కార్యక్రమాల అనంతరం ఆదివారం రాత్రి వేద పండితులు నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తంలో స్వస్తిశ్రీ చంద్రమనేన శ్రీ విశ్వావసు నామ సంవత్సర మాఘ శుద్ధ సప్తమి అనగా 25వ తేదీ ఆదివారం రాత్రి 8 గంటల ముప్పై ఐదు నిమిషాలకు పద్మశాలియ కుల బాంధవుల మధ్య గౌరవ ఆహ్వానాలతో విచ్చేసిన అతిథులతో చూసేవారికి చూడముచ్చటగా నైనానంద కరంగా మరపురాని మరువలేని మధురమైన మహోన్నత కళ్యాణఘట్టం నభూతో నభవిష్యతి అన్న చందంగా కళ్యాణ సంబరాలు ఘనంగా జరిగాయి.

# ప్రజాస్వామ్యానికి ఓటే ఆయుధం!!

***యువతే దేశ గతిని మార్చాలి***
***ఓటు హక్కును తప్పక వినియోగించాలి***
***లెక్చరర్ డా.జి.రామకృష్ణ***




**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 25 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రజాస్వామ్యానికి ఓటే ఆయుధం అని గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్ డా.జి.రామకృష్ణ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్., ఎన్.సి.సి. విద్యార్థులచే జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లెక్చరర్ మాట్లాడుతూ......ప్రజాస్వామ్యం వికసించాలన్నా, విస్తరించాలన్నా ఓటే శక్తివంతమైన ఆయుధమని ఆయన తెలిపారు. యువత ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించి, విధిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ దోమల ఓం ప్రకాష్ విద్యార్థులతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు.


# చెన్నకేశవ స్వామికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి





**ఎల్బీనగర్ /వార్త ప్రభ (జనవరి 25)**రథసప్తమి సందర్భంగా ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి తలకొం డపల్లి మండలం చుక్కాపూర్ గ్రామ పంచాయతీలోని లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో కళ్యాణం మరియు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అలాగే మాడ్గుల మండల కేంద్రంలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలు, సంపదలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.అనంతరం మాడ్గుల మండలం బావోజి తాండకు చెందిన కాంగ్రెస్ నాయకులు హరిలాల్ కుమారుడు నేనావత్ శ్రీనాధ్ మృతి చెందడంతో, కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి గారు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. హరిలాల్ కుటుంబాన్ని ఓదార్చి పార్టీపరంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీనాధ్ చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సర్పంచులకు ఘన సన్మానం.






**ఎల్బీనగర్/ వార్తప్రభ (జనవరి 25):**స్థానిక రాజరాజేశ్వరి గార్డెన్స్‌లో రాష్ట్ర మున్నూరు కాపు సర్పంచుల సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తంరావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో వివిధ జిల్లాల నుంచి గెలుపొందిన సర్పంచులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం డైరీలు, క్యాలెండర్లను రాజకీయ ప్రముఖులు ఆవిష్కరించారు. సమాజ సేవలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలని నాయకులు పిలుపునిచ్చారు.

# సర్వీస్ రోడ్లపై పండ్ల బండ్ల వాహనదారుల ఇక్కట్లు.

***కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి.***

**ఎల్బీనగర్ /వార్తప్రభ (జనవరి 25)**: ఆటోనగర్ వద్ద జాతీయ రహదారులకు అనుసంధానంగా ఉన్నసర్వీస్ రోడ్లపై అక్రమంగా ఏర్పాటు చేసిన పండ్ల బండ్ల వల్ల వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రమాదాల ముప్పు పెరుగుతోందని కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ట్రాఫిక్ అధికారులతో మాట్లాడి వెంటనే పండ్ల బండ్లను తొలగించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఆక్రమణలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

● ముగిసిన విద్యార్థుల అవగాహన ర్యాలీ.. ప్రతిజ్ఞ చేసిన అధికారులు ● ఓటు హక్కుపై వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు ● పాల్గొన్న ఈఆర్ఓ డి. శంకర్ సింగ్ మరియు ఏఆర్ఓలు







**కుత్బుల్లాపూర్, జనవరి 25, (వార్తాప్రభ) :**ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, దానిని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వినియోగించుకోవాలని కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం (045) ఈఆర్ఓ డి. శంకర్ సింగ్ పిలుపునిచ్చారు. ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పలు అవగాహన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

**హోరెత్తిన విద్యార్థుల ర్యాలీ** ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ విద్యార్థులు, బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు వేద్దాం – దేశ భవిష్యత్తును మార్చుదాం॥ అనే నినాదాలతో వీధులు మారుమోగాయి. ఈఆర్ఓ డి. శంకర్ సింగ్ జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు.

**డ్రాయింగ్ మరియు వ్యాసరచన పోటీలు** వెంకటేశ్వర నగర్‌లోని సత్యజ్ఞాన ఉన్నత పాఠశాల××లో విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించగా, విద్యార్థులు తమ చిత్రలేఖనం ద్వారా ఓటు ప్రాధాన్యతను చాటిచెప్పారు. అలాగే, రాయల్ డిగ్రీ కళాశాల లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, ప్రజాస్వామ్య బలోపేతంలో యువత పాత్రపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఓలు, బీఎల్ఓలు, పాఠశాల మరియు కళాశాల యాజమాన్యాలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సందర్శకులను విశేషంగా ఆకర్షించిన శిల్ప బజార్ హస్త కళా ఉత్సవం

**శిల్పారామం లో ప్రేక్షకులను అలరించిన ఒరిస్సా, కూచిపూడి నృత్య ప్రదర్శనలు**





**శేరిలింగంపల్లి, జనవరి 25 (వార్తాప్రభ):**మాదాపూర్‌లోని శిల్పారామంలో నిర్వహిస్తున్న ఛత్తీస్‌గఢ్ గాంధీ శిల్పబజార్ హస్తకళా ఉత్సవం సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తోంది.బస్తర్ జిల్లాకు చెందిన గోండ్ పెయింటింగ్స్, మెటల్ క్రాఫ్ట్స్,వెదురుతో తయారైన వస్తువులు,గృహ అలంకరణ సామగ్రి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.సాంస్క ృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం నిర్వహించిన ఒడిస్సి,కూచిపూడి నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి.సుస్మిత మిశ్ర శిష్యబృందం ఒడిస్సి నృత్య ప్రదర్శనలో శుక్లాం బరధరం, స్థాయి,శ్రీహరిస్తోత్రం,బసంత్ పల్లవి,సంజనిరి,తరంగ్ తదితర అంశాలను దివ్యశ్రీ, ఆర్వీ, సౌమ్య, ఆద్య, సంప్రీతి, అంకిత, తన్వి తదితరులు అభినయించి మెప్పించారు.అదేవిధంగా కూచిపూడి నృత్య ప్రదర్శనలో నిహారిక చౌదరి శిష్యబృందం దంతం భజామి, బ్రహ్మాంజలి,జతిస్వరం, దశావతార శబ్దం,అన్నమాచార్య కీర్తన,శివ తాండవ స్తోత్రం, జావళి,కూచిపూడి తల్లికి వందనం వంటి అంశాలను సమన్వి,లాలిత్య,మనస్విని, శ్రీష్టి,శృతి,నిత్య,హిమాన్వి, కైరా,నైనికా తదితరులు ప్రదర్శించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు.

# ప్రజల విశ్వాసాలకు, సాంప్రదాయాలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుంది

**కాంగ్రెస్ నాయకులు పల్లపు సురేంద్ర**





**శేరిలింగంపల్లి,జనవరి 25 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని నల్లగండ్ల గ్రామస్తులు ఘనంగా నిర్వహించిన నల్ల పోచమ్మ పూజా వేడుకల్లో నల్లగండ్ల డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పల్లపు సురేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,గ్రామస్తులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పల్లపు సురేందర్ మాట్లాడుతూ నల్ల పోచమ్మ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఆలయం చుట్టూ తన సొంత ఖర్చుతో సీసీ రోడ్డు నిర్మిస్తానని,ప్రహరీ గోడ నిర్మాణంతో పాటు భవిష్యత్తులో ఆలయ సదుపాయాల మెరుగుదల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.అమ్మవారి ఆశీస్సులతో గ్రామానికి శాంతి,సుభిక్షం, ఆరోగ్యం కలగాలని ఆకాంక్షించారు.ప్రజల విశ్వాసాలు,సంప్రదాయాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కిషోర్,సాయి, యాదయ్య,వినోద్ విశాల్, మహేష్,అరుణ్,అశోక్, శ్రీశైలం, రాధాకృష్ణ హరిచందర్,గోపి, బిక్షపతి,రేవంత్,బాబి,శ్రీనాథ్, మల్లికార్జున్, భాను,చింటూ, పాండు తదితర గ్రామ పెద్దలు, మహిళలు, యువత,స్థానిక కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాలనీల అభివృద్ధికి అసోసియేషన్ లు చురుకైన పాత్ర వహించాలి

**తన దృష్టికి తీసుకువచ్చిన మౌలిక సదుపాయాల కల్పన సమస్యలను పరిష్కరింప చేస్తా. - శాసనసభ్యులు అరికేపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,జనవరి 25 (వార్తాప్రభ):**హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని మిత్ర హిల్స్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వివేకానంద నగర్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ,కాలనీ అభివృద్ధికి అసోసియేషన్ కీలక పాత్ర పోషించాలని అన్నారు.మిత్ర హిల్స్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.కాలనీ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కార చర్యలు చేపడతానని తెలిపారు.నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ,కాలనీ వాసుల సమస్యలపై సత్వర స్పందన చూపుతామని,పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని చెప్పారు.కాలనీ అసోసియేషన్ భాగస్వామ్యంతో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి,మిత్ర హిల్స్ కాలనీని ఆదర్శ కాలనిగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో నాయకులు దామోదర్ రెడ్డి,అసోసియేషన్ అధ్యక్షులు దోనవల్లి వెంకట రమేష్,ఉపాధ్యక్షులు అంచట శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి కెటిఆర్,ఖజానాదారు అంచట సత్యనారాయణ,సంయుక్త కార్యదర్శులు వెంకట సుబ్బారావు,అరుణ రెడ్డి,ఈసీ సభ్యులు మహేందర్ ,గోవర్ధన్,వెంకటేశ్వరరావు,శశిరెడ్డి,రాములు,గోపాల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

**హుస్నాబాద్॰జనవరి 25 (వార్తాప్రభ)**16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో ఆర్డీవో రామ్మూర్తి, ఏసిపి సదానందం, అధికారులు విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో విద్యార్థులతో కలిసి ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. నూతనంగా ఓటు హక్కు పొందిన వయోజనులకు ఓటర్ కార్డులను పంపిణీ చేశారు.

# వార్తా ప్రభ
# హైదరాబాద్

## రాష్ట్రపతి అవార్డుకు ఎం.జి.ఎస్ ప్రకాశరావుఎంపిక



**హైదరాబాద్ :జనవరి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మల్కాజిగిరికి చెందిన ఎం.జి.ఎస్ ప్రకాశరావు తెలంగాణ ఇంటిలిజెన్సీ సెక్యూరిటీ వింగ్ లో అడిషనల్ ఎస్పీగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా రాష్ట్రపతి అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు సోమవారం ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ఈ అవార్డును అందుకోనున్నారు.

# సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలి

● అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ అగర్వాల్ ● 11 లక్షలు విరాళంగా ఇచ్చిన అనిరుధ్ అగర్వాల్ ● ఆల్ ఇండియా అగర్వాల్ సమ్మేళన్



**హైదరాబాద్ :జనవరి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ అగర్వాల్ కోరారు. ఆదివారం చిరాగ్ అలీ అబిడ్స్‌లోని టల్ రాయల్టన్‌లో ఆల్ ఇండియా అగర్వాల్ సమ్మేళన్ నిర్వహించిన కార్యక్రమంలో, జాతీయ అధ్యక్షుడు గోపాల్ శరణ్ గార్గ్, ప్రధాన కార్యదర్శి గోపాల్ గోయల్, అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ అగర్వాల్‌ను జీవితకాల సభ్యుడిగా చేరినందుకు రూ. 11 లక్షలు విరాళంగా ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా అనిరుధ్ కుమార్ అగర్వాల్ కూడా ప్రసంగించారు.

## ఓటర్ దినోత్సవం సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ అహ్మద్ గూడ లో ఓటు హక్కు పై అవగాహన

**ఏ ఎం సి డైరెక్టర్ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఈగ శ్వేతా రాజు ముదిరాజ్**






**కీసర, జనవరి 25:(వార్తా ప్రభ)**అహ్మద్ గూడ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీలలో ఆదివారం రోజు ఓటరు దినోత్సవం సందర్భంగా ముందుగా అహ్మద్ గూడ లబ్దిదారులందరికి ఓటు హక్కు కల్పించాలని ఫార్మ్-6,ఫార్మ్ -8దరకాస్తు లు చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని నిరసన తెలిపారు. జి హెచ్ ఎం సి కమీషనర్, మేడ్చల్-మాల్కాజ్గిరి జిల్లా కలెక్టర్, ఓటరు నమోదు కు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం టు బి హెచ్ కె లబ్దిదారులందరిచేత ప్రతిజ్ఞ చేయించిన ఈగ శ్వేత రాజు ముదిరాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రోజు మనం ఇక్కడ ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి తెలుసుకోవడానికి చేరుకున్నాము. ఓటు హక్కు అనేది మనకు లభించిన ఒక గొప్ప హక్కు మాత్రమే కాదు, అది మన అందరి బాధ్యత కూడా.భారత రాజ్యాంగం మనకు ఓటు వేసే అధికారం ఇచ్చింది. ఒక ఓటు చిన్నదిగా అనిపించవచ్చు, కానీ కోట్లాది ఓట్లు కలిసి దేశ భవిష్యత్తును నిర్ణయిస్తాయి.ఈ దేశానికి స్వాతంత్రం రావడానికి ఎందరో మహానుభావులు ప్రాణాలు త్యాగం చేశారు. మనం ఓటు వేయడం ద్వారా వారి త్యాగాలను గౌరవించినవాళ్లమవుతాం. ఓటు వేయకపోతే, మన భవిష్యత్తును ఇతరుల చేతిలో పెట్టినట్లే.ఓటు వేయడం వల్లమంచి నాయకులను ఎన్నుకోవచ్చుప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయవచ్చుఅభివృద్ధి, న్యాయం, సమానత్వానికి మన గొంతు వినిపించవచ్చు అని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్ జి కె కాలనీ కార్యాదర్శి ఈగ రాజు, అహ్మద్ గూడ టు బి హెచ్ కె ఫేజ్-1 అధ్యక్షుడు వి.విజయ్ కుమార్, కార్యాదర్శి షేక్, ఉపాధ్యక్షుడు వై. పరశురామ్, రమణ,రషీద్, శ్రావణి,పాషా,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## వైసీపీలో చర్చకు తెర లేపిన విజయసాయి

విజయసాయిరెడ్డి ప్రెస్ మీట్ పెట్టి చాలా విషయాలు చెప్పేశారు. అందులో తన మనసులో ఏముందో అన్నీ వివరించి పూసగుచ్చినట్లుగా చెప్పారు. అంతే కాదు తాను ఏమిటి, వైసీపీలో తన పాత్ర ఏమిటి, తాను ఎంత సేవ చేశాను కోటరీ సంగతి గురించి చెప్పారు. తనను ఎలా బయటకు పంపించారో అన్నీ ఒక్కోటిగా చెప్పేశారు. గతంలోనూ ఆయన చెప్పినా తాజాగా చెప్పినట్లుగా ఇంత డీటైల్డ్ గా అయితే చెప్పలేదు అనే భావించాలి. దాంతో వైసీపీలో అయితే కొత్త చర్చకు ఆయన తెర లేపారని అంటున్నారు. ఈ మాట అయితే అసలైన వైసీపీ ఫ్యాన్స్ హార్ట్ కి గట్టిగానే గుచ్చుతోంది అని అంటున్నారు. ఇప్పటిదాకా ఏ నాయకుడు పార్టీని వీడినా అది ఏ పార్టీ అయినా ఇంతలా లోతుగా చెప్పిన దాఖలాలు లేవని అంటున్నారు. పార్టీలో నాయకులుగా మసలాలంటే ఎవరి దయా ప్రాప్తం ఎంత వరకూ ఉన్నా వ్యక్తిగతంగా చూస్తే కనుక ఎవరి మటుకు వారు ఇమేజ్ ని స్టేటస్ ని కలిగి ఉంటారు. అలాంటి సీనియర్ నేతగా రెండు సార్లు ఎంపీగా చేసిన వారిగా విజయసాయి రెడ్డి మీడియా ముందున తాను పాలేరు లాగానే కష్టపడ్డాను జగన్ కి పాలేరునే అని చెప్పిన మాటల మీద అయితే చర్చ సాగుతోంది. పార్టీలో ఎక్కడో ఏదో తేడా ఉంది అన్నది కూడా అంటున్న మాటగా ఉంది. వైసీపీలో అయితే కొందరు సోషల్ మీడియా క్యాడర్ సాయిరెడ్డి చెప్పిన విషయాలను పూర్తిగా ఏకీభవించారో లేదో తెలియదు కానీ ఆయన పార్టీకి ఒక ఆస్తి లాంటి వారు అని అంటున్నారు. ఆయనను కోల్పోవడం వైసీపీకి నష్టమే అని అంటున్నారు. సాయి రెడ్డిని తిరిగి పార్టీలో చేర్చుకుంటే బాగుంటుంది అన్న చర్చ కూడా కొంత మంది చేస్తున్నారు. విభేదాలు అన్ని పార్టీలలో వస్తాయని, నాయకుల విషయంలో ఒకటికి రెండు సార్లు పార్టీ పెద్దలు కూడా ఆలోచించాల్సి ఉంటుందని అంటున్నారు. తాను జగన్ కి పాలేరును అని ఓపెన్ గా స్టేట్మెంట్ ఇచ్చిన సాయిరెడ్డి వంటి వారిని వదులుకోవడం అంటే ఇబ్బందే అని అంటున్న వారూ ఉన్నారు. అయితే వైసీపీలో ఒక వ్యూహం లేదని కూటమి విడిపోతేనే తప్ప వైసీపీకి విజయం దక్కదని జగన్ సీఎం కాలేదని సాయిరెడ్డి జోస్యం చెప్పారు. అంతే కాదు కోటరీ మీద ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు చేసారు. దాంతో ఆయనను తిరిగి వైసీపీ పెద్దలు పార్టీలోకి ఆహ్వానిస్తారా అన్నది కూడా చర్చగా ఉంది. ఇక వైసీపీ అధినేత జగన్ స్వభావం ఎరిగిన వారు అయితే అది జరిగే పని కాదని అంటున్నారు. ఆయన ఒకసారి ఒక నిర్ణయం తీసుకుంటే వెనక్కి వెళ్ళేది ఉండదని అంటున్నారు. అయితే 2024 ఎన్నికల్లో ఓటమిని చూసిన తరువాత 2029 ఎన్నికల కోసం సరైన వ్యూహ రచన చేయాల్సి ఉందని అందువల్ల అందరినీ కలుపుకుని పోయే ప్రయత్నమే చేయాలని అంటున్న వారూ ఉన్నారు. మరో వైపు చూస్తే సాయిరెడ్డి తాజా ప్రెస్ మీట్ తో వైసీపీలో కష్టపడి పనిచేసే వారిని ఎంతో కొంత డీమోరలైజ్ చేశారా అన్న చర్చ కూడా సాగుతోంది. పార్టీలో విజయసాయిరెడ్డి లాంటి వారిని పక్కన పెడితే రేపు మనమెంత అన్న ఆలోచనలు అతి కొద్ది మందిలో అయినా ఆయన కలిగించినా అది వైసీపీకి ఇబ్బందే అని అంటున్నారు.

## అంతర్జాతీయ పారా బ్యాడ్మింటన్ క్రీడాకారుడు అప్పారావు కు సత్కారం



**ఇబ్రహీంపట్నం, జనవరి 25(వార్తా ప్రభ ప్రతినిధి):** కేతనకొండ గ్రేస్ మినిస్ట్రీస్ చర్చి కి చెందిన పారా బాడ్మింటన్ ప్లేయర్ మైలపల్లి అప్పారావు (ప్రేమ సాగర్) ని గ్రామస్తులు, సంఘ సభ్యులు అభినందించారు. 2026 జనవరి 13 నుండి 18 వరకు ఈజిప్ట్ లో జరిగిన అంతర్జాతీయ పారా బ్యాడ్మింటన్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి ప్రయత్నంలోనే క్వార్టర్ ఫైనల్ కి వెళ్లడం అభినందనీయమని గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ మొగులూరు ఎలీషా అన్నారు అలాగే మార్చి 16 నుండి 22 వరకు స్పెయిన్ వేదికగా జరిగే ఇంటర్నేషనల్ టోర్నమెంట్ కి అలాగే మే నెలలో దుబాయ్ లో జరిగే ఇంటర్నేషనల్ టోర్నమెంట్ కి సెలెక్ట్ అవడం జరిగింది అని తెలుసుకొని అభినందించారు. అంతేకాకుండా లక్షల రూపాయల తో కూడుకున్న ఈ పోటీ లకు ఆర్థిక సహాయం చేసే దాతలు ముందుకు వచ్చి సహకారం అందించాలని కోరారు.పారా క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సాహించాలని,అథ్లెట్లకు ప్రభుత్వం అనేక అవకాశాలు కల్పిశీచాలని అన్నారు.మైలపల్లి అప్పారావు (ప్రేమ సాగర్) ఇంకా అంతర్జాతీయ స్థాయిలో రాణించి భారత దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ మొగులూరు ఎలీషా, సుమలత, అబ్రహం, మాణిక్యరావు, హరీష్ , స్పోర్ట్స్ మెంబర్స్, సంఘ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 26న పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టం (పీజీఆర్ఎస్) రద్దు...

### జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ



**విజయవాడ, జనవరి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా అధికారులు, ఉద్యోగులు, జిల్లాలో నిర్వహించే గణతంత్ర వేడుకలలో పాల్గొనవలసి ఉన్నదని మరియు ప్రభుత్వ సెలవు కారణంగా ఈనెల 26న సోమవారం నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టరేట్ డా. జి. లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) జిల్లా స్థాయి తో పాటు రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, మున్సిపల్, మండల కార్యాలయాల్లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని ఈ విషయాన్ని అర్జీదారులు గమనించాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఆ ప్రకటనలో కోరారు.

# అలా? ఇలా? ఎలా?



ఫైల్ ఫోటో

**మచిలీపట్నం జనవరి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణాజిల్లా కొంతమంది పోలీసుల పనితీరు మెరుగు పడాల్సిన అవసరం ఉంది. క్రింది స్థాయి అధికారుల పనితీరుపై జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కొన్ని ఫిర్యాదుల్లో చట్టపరిధి దాటి ప్రవర్తించిన పోలీసులు మరికొన్ని కేసులలో స్తబ్దతగా ఉంటున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఇటీవల బలరామునిపేట యువకులు మద్యం మత్తులో దాడులకు పాల్పడుతున్నారని కేసు నమోదు చేసిన అనంతరం వారిని నగరంలో పలు వీధులలో తిప్పారు. దీనిపై పోలీసు అధికారులు మాట్లాడుతూ మద్యం మత్తులో దాడులకు పాల్పడితే ఇలాగే నగరం లో తిపుతామని అన్నారు. పోలీసులు ఇలా కఠినంగా వ్యవహరిస్తే కొంతమంది ఆవారాలకు, పోకిరిలకు, చెడు ప్రవర్తన కలిగిన వ్యక్తులకు, నేర చరిత్ర కలిగిన వారు భయం కలిగి ఉంటారని,వారి నేర ప్రవర్తన మారి ఉంటారని అభిప్రాయంతో ఈ రకమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పోలీసుల మాటలలో వాస్తవం ఉంది. నేర ప్రవర్తన కలిగిన వారిని ఈ విధంగా వీధులలో తిప్పితే సత్ప్రవర్తన కలుగుతోందన్న అభిప్రాయాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు. అయితే కొన్ని రోజుల క్రితం ఇదే బలరాముని పేటకు చెందిన ముగ్గురు వ్యక్తులు మద్యం మత్తులో సర్కిల్ ఇన్స్పెక్టర్ పై దాడికి పాల్పడ్డారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు కనీసం ప్రెస్ మీట్ పెట్టకుండా రిమాండ్ కి తరలించారు. ఇలాంటి వారిపై పోలీసులు ఇంకా కొంచెం కఠినంగా వ్యవహరిస్తే బాగుండేది. మద్యం మత్తులో దాడికి పాల్పడిన బలరాంపేటకు చెందిన వ్యక్తులను నగరవీధుల్లో తిప్పినట్లుగానే, పోలీస్ అధికారి పై దాడికి పాల్పడిన వారిని కూడా నగర వీధుల్లో తిప్పితే బాగుండేదన్న అభిప్రాయం పలువురులో కలుగుతోంది. వీరిని కూడా నగర పోలీసులు వీధులలో తిప్పి, కఠినంగా వ్యవహరిస్తే దీనివల్ల నేరచరిత్ర కలిగిన వ్యక్తులకు ,పోకిరిలకు, రౌడీలకు, ఆవారాలకు పోలీసులు అంటే భయం తప్పనిసరిగా ఉంటుంది. ఈ రెండు ఘటనలు మద్యం సేవించి దాడులకు పాల్పడిన వారే. ఐతే ఒకరికి అలా, ఇంకొకరికి పోలీసులు వ్యవహరించడం పట్ల విమర్శలు వెలివెత్తుతున్నాయి.ఇక పలు కార్యక్రమాలను అధికారికం గా నిర్వహించమని ప్రభుత్వం ఆయా ప్రభుత్వ శాఖలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయం లో ఇటీవల కూటమి ప్రభుత్వం జనవరి 11 రాష్ట్రవ్యాప్తంగా వడ్డే ఓబన్న(బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన మొదటి తరం స్వాతంత్ర్య సమరయోధుడు) జయంతిని అధికారికంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ఆదేశాలను కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఓబన్న జయంతిని కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అయితే వడ్డే ఓబన్న జయంతిని కృష్ణాజిల్లా పోలీసు అధికారులు నిర్వహించింది లేనిది తెలియలేదు. సాధారణంగా ఏ కార్యక్రమం జరిగిన పోలీసు శాఖ నుండి కార్యక్రమాల వివరాలతో ప్రెస్ నోట్ విడుదల చేసేవారు. వడ్డే ఓబన్న జయంతిని కృష్ణాజిల్లా పోలీస్ అధికారులు నిర్వహించినట్లయితే ప్రెస్ నోట్ ను రిలీజ్ చేసేవారు కదా? ఓబన్న జయంతి ప్రెస్ నోట్ రిలీజ్ చేయకపోవడంతో ఓబన్న జయంతిని నిర్వహించలేదేమోనన్న సందేహం కలుగుతుంది.

## ఓటర్ల నమోదులో రాష్ట్రస్థాయి గుర్తింపు పొందిన పశ్చిమ గోదావరి జిల్లా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేతుల మీదుగా అవార్డు అందుకున్న కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం, జనవరి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అత్యధిక ఓటర్ల నమోదు సాధించి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందడంతో పశ్చిమ గోదావరి జిల్లా ఆంధ్రప్రదేశ్?కు గర్వకారణంగా నిలిచింది. జిల్లా కలెక్టర్?, జిల్లా ఎన్నికల అధికారి చదలవాడ నాగరాణి ఈ విశిష్ట సాధనకు గుర్తింపుగా ప్రతిష్టాత్మక రాష్ట్రస్థాయి అవార్డును అందుకున్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం నిర్వహించిన 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ చేతుల మీదుగా ఈ అవార్డును ఆమె స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నతస్థాయి ఎన్నికల అధికారులు, ప్రభుత్వ పెద్దలు పాల్గొన్నారు.కలెక్టర్ నాగరాణి నాయకత్వంలో జిల్లా ఎన్నికల యంత్రాంగం విస్తృత స్థాయిలో ఓటర్ అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక నమోదు శిబిరాలు, ఇంటింటి తనిఖీలు నిర్వహించింది. ముఖ్యంగా తొలిసారి ఓటు వేయనున్న యువత, మహిళలు, వలస కార్మికులు తదితర వర్గాలను లక్ష్యంగా చేసుకుని చేపట్టిన ప్రత్యేక ప్రచార కార్యక్రమాల ఫలితంగా పశ్చిమ గోదావరి జిల్లా రాష్ట్రంలోనే అత్యధిక ఓటర్ల నమోదు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. ఈ విశేష ప్రదర్శనకు గుర్తింపుగా ఎన్నికల సంఘం ఈ అవార్డును ప్రకటించింది. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్, రాష్ట్ర మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్‌లతో కలిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్ నాగరాణికి



అవార్డును ప్రదానం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, జిల్లా ఎన్నికల అధికారులు, బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు), ఫీల్డ్ సిబ్బంది, స్వచ్ఛంద కార్యకర్తల సమిష్టి కృషి వల్లే ఈ ఘనత సాధ్యమైందని తెలిపారు. ఈ ప్రోత్సాహంతో భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా పని చేసి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ విజయం ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో పశ్చిమ గోదావరి జిల్లా చూపుతున్న నిబద్ధతకు నిదర్శనంగా విస్తృతంగా ప్రశంసలు అందుకుంటోంది.

## ప్రజలు వేగంగా ఆయుర్వేదం వైపు మొగ్గు చూపుతున్నారు

### డాక్టర్ వేముల భాను ప్రకాష్

**విజయవాడ, జనవరి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆయుర్వేద మశీదుల రిటైల్ షాప్స్, హోల్ సేల్, డిస్ట్రిబ్యూటర్ లు సభ్యులు గా ఉన్న"ది ఆయుర్వేదిక్ వెల్ఫేర్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్" రెండవ రాష్ట్ర సర్వసభ్య సమావేశం ఈ రోజు విజయవాడ, గొల్లపూడి, శ్రీ వాసవీ ఫార్మా మార్కెట్ కాంప్లెక్స్ నందు విజయవంతంగా నిర్వహించబడింది.ఆయుర్వేద మందుల రిటైల్, హోల్?సేల్ మరియు డిస్ట్రిబ్యూటర్స్?తో ఏర్పాటు చేయబడిన ఈ అసోసియేషన్ సమావేశానికి ముఖ్య అతిథిగా ఇంపకాప్స్ డైరెక్టర్ డా. వేముల భాను ప్రకాష్ విచ్చేసి సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు.ప్రజలు వేగంగా ఆయుర్వేదం వైపు మొగ్గు చూపుతున్న ప్రస్తుత తరుణంలో, ఆయుర్వేద రిటైల్ రంగం ఆయుర్వేదాన్ని కేవలం వ్యాపారంగా మాత్రమే కాకుండా సమాజ ఆరోగ్య పరిరక్షణలో భాగస్వామిగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టాలలో జరుగుతున్న సవరణలు, లైసెన్సింగ్ ప్రక్రియలో మార్పులు, డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమెడీస్ చట్టాలలో ఆయుర్వేదంపై ఉన్న అస్పష్టతలు, అధికారుల తనిఖీలు, డిజిటల్ కంప్లైఎన్స్ వంటి అంశాలు ఆయుర్వేద వ్యాపార రంగానికి సవాళ్లుగా మారుతున్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో అసోసియేషన్ ప్రభుత్వం తో సమన్వయం చేసుకుంటూ, పాలసీ విధానాలలో ప్రాతినిధ్యం సాధించి, చట్టాలపై అవగాహన పెంపొందించుకొని ఒక బలమైన సంఘటిత శక్తిగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇండియన్ సిస్టం ఆఫ్ మెడిసిన్ చట్టం ద్వారా ఆయుర్వేదానికి చట్టబద్ధ గుర్తింపు కల్పించినప్పటికీ, లినేషనల్ సిస్టం ఆఫ్ మెడిసిన్ (జాతీయ వైద్యం)లిగా ఆయుర్వేదానికి ప్రత్యేక గుర్తింపు ఇస్తూ చట్టం చేస్తే ప్రపంచవ్యాప్తంగా భారతదేశానికి ఆయుర్వేదం ద్వారా మరింత గౌరవం మరియు గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. ఈ అంశాన్ని అసోసియేషన్ తరపున కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు.మన్ ఫర్ అధినేత దుబగుంట శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆయుర్వేద మందులపై రిటైల్ షాపుల వారికి అసోసియేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించాలని, సమాజంలో ఆయుర్వేదాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ఆయుర్వేదిక్ డాక్టర్స్ అసోసియేషన్, మనుఫ్యాక్చరర్స్ అసోసియేషన్, షాప్స్ అసోసియేషన్ మూడు కలిసి సమన్వయంతో పనిచేయాలన్నారు. అలాగే రాష్ట్రంలో ఆయుర్వేదిక్ డిప్లొమా కోర్సులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు.




ఆయుర్వేద చట్టాలను భయంతో చూడకుండా, వాటిని అనుసరిస్తూ న్యాయబద్ధంగా వ్యాపారం సాగించాల్సిన అవసరం ఉందన్నారు.అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ పసుపులేటి శ్రీనివాసులు మాట్లాడుతూ, సభ్యుల సంక్షేమం కోసం అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒక లీగల్ సెల్ ఏర్పాటు చేయడం, డ్రగ్ అథారిటీ అధికారులు షాపుల తనిఖీ సమయంలో సభ్యులు సమాచారం తెలిపితే ప్రాంతాల వారీగా వారికి సహాయక వ్యవస్థ ఏర్పాటు కి కృషి చేస్తామని, ఆన్ లైన్ ఫార్మసీ పోటీని ఎదుర్కోవడం, ఫేక్ ప్రొడక్ట్స్ పై సభ్యులకు అవగాహన కల్పించడం, స్టేట్ డ్రగ్ కంట్రోల్ డిపార్టుమెంట్,ఆయుష్ డిపార్టుమెంట్ అధికారులు తో సమన్వయభేటి ఏర్పాటు చేసుకొని మన సమస్యల పరిష్కారం కు కృషి,షాప్ లైసెన్స్ ప్రక్రియ సరళీకృతశీ అయ్యేటట్లు, హోమియోపతి షాప్స్ లైసెన్స్ ప్రక్రియ తరహాలో రెన్యువల్ లేని వ్యవస్థ ని తీసుకొని వచ్చేటట్లు కృషి చేస్తాము అన్నారు.

**సమావేశపు అజెండా గా అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా యూనిట్లు ఏర్పాటు,**

డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమెడీస్ యాక్ట్‌లో ఆయుర్వేదానికి ప్రత్యేక అధ్యాయం చేర్చేందుకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపడం,రాష్ట్రంలో ఆయుర్వేద డిప్లొమా కోర్సుల ఏర్పాటుకు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడంఅనే అంశాలపై తీర్మానాలు ప్రవేశపెట్టగా, సభ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుండి సభ్యులు హాజరయ్యారు.చివరిగా కార్యక్రమ నిర్వాహకులు ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించి కార్యక్రమాన్ని ముగించారు.

## జెడ్పి పాఠశాలలో ఘనంగా జాతీయ ఓటర్స్ దినోత్సవం

### సీనియర్ సిటిజన్స్ కు ఘన సన్మానం



**జి.కొండూరు:జనవరి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక ఎస్ ఎస్ ఆర్ ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జి.కొండూరు మండల రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం 16వ జాతీయ ఓటర్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధు లు, రెవెన్యూ శాఖ అధికారులు,టీడీపీ నాయకు లు హాజరయ్యారు.ఎన్నికల్లో ఎవరికీ ప్రభావితం కాకుండా, రాజ్యాంగ విలువలు,మరియు ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధంగా ఓటు హక్కు ను అందరూ వినియోగించుకుంటాం అంటూ పాఠశాల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. సీనియర్ సిటిజన్స్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ, డిప్యూటీ తహసీల్దార్ విజయ్ కుమార్,మైలవరం ఏఎంసీ మాజీ చైర్మన్ ఉయ్యూరు వెంకట నరసింహారావు,జి.కొండూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్ కుమార్ ,రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్ , జి.కొండూరు గ్రామ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి), మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మణిందర్ సింగ్, వీఆర్వో, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు హక్కు పై ఓటర్లకు అవగాహన

### హైస్కూల్లో ఓటర్లలో చైతన్యం, ఘన సన్మానం



**చేజర్ల జనవరి 25 (వార్తాప్రభ)** 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆదివారం చేజర్ల మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ముఖ్య నాయకులు అధికారులు ఓటర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని ఓటర్లకు ఓటు హక్కు యొక్క ప్రాధాన్యతను ప్రాముఖ్యతను వివరముగా తెలియజేయడం జరిగినది. ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఎలక్షన్లలో మంచి నాయకులను సమాజ శ్రేయస్సు కోసం ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం నిలబడే ముఖ్యమైన నాయకులను ఎన్నుకునే హక్కు ఓటు ద్వారా మనకు రాజ్యాంగం కల్పించిందని ఓటే మనకు ఒక వజ్రాయుధం అని ఓటు విలువని తెలియజేసారు.అనంతరం అధికారులు నాయకులు కలిసి ఓటర్లను ఘనంగా సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో చేజర్ల మండల తహశీల్దారు ఆర్ మస్తానయ్య మండల ఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రావి పెంచల రెడ్డి సొసైటీ అధ్యక్షులు బి.వీరరాఘవ రెడ్డి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పువ్వాడి శ్రీనివాసులు మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని ఓటర్లను చైతన్యపరిచి ఓటు ఎలా ఉపయోగించుకోవాలో అవగాహన కల్పించారు.

## ఓటు హక్కు ప్రతి పౌరుడు బాధ్యత అంద్రాజు శ్రీనివాసరావు



**కలిదిండి జనవరి 25 (వార్తా ప్రభ)**ఓటు వేయడం కేవలం హక్కు మాత్రమే కాదు, ప్రతి పౌరుడు నిర్వర్తించాల్సిన బాధ్యత అని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు.కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ ఓటర్లను కూటమి నాయకులు, బీఎల్‌వోలు కలిసి సాలువ కప్పి సన్మానించి పండ్లు అందజేశారు.అనంతరం అంద్రాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలలో భారతదేశానికి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, ఓటు హక్కు ద్వారా ప్రజలు తమను పరిపాలించే నాయకులను ఎన్నుకునే అవకాశం కలగడం భారత ప్రజాస్వామ్యానికి గర్వకారణమని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హత కలిగిన ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.భారత ఎన్నికల సంఘం 1950 జనవరి 25న స్థాపించబడిందని, ఆ రోజు నుంచే ముఖ్యంగా యువ ఓటర్లను ప్రోత్సహించడం, వారి హక్కులు–బాధ్యతలపై అవగాహన కల్పించడం జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీ వైస్ చైర్మన్ నాగిడి వీరబ్రహ్మం, కొకా తాతయ్య, దున్నా భోగేశ్వరరావు, బళ్లా రాజు, ఓడుగు గోపాలం, వాతాడి రాంబాబు, బీఎల్‌వోలు గంగా శంకర్, డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి రోలర్ స్కేటింగ్ లో డాన్ బోస్కో సీబీఎస్ఈ విద్యార్థి సత్తా




**ఇబ్రహీంపట్నం, జనవరి 25 (వార్తా ప్రభ ప్రతినిధి):** జాతీయ స్థాయి రోలర్ స్కేటింగ్ లో గుంటుపల్లి డాన్ బోస్కో స్కూల్ సీబీఎస్ఈ 4వ తరగతి విద్యార్థి పోతల విజయ్ డాని యల్ సత్తా చాటాడు. చిన్న వయసులోనే విజయ్ సాధించిన విజయాలు పా ఠశాలకు, తల్లిదండ్రులకు మరియు రాష్ట్రానికి గర్వ కారణంగా నిలిచాయి. 2025 – 26 విద్యా సంవత్సరంలో విశాఖపట్నంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన 63వ రోలర్ స్కేటింగ్ జాతీయ ఛాంపియన్ షిప్ – 2025 పోటీలు డిసెంబర్ 5 నుంచి 15 వరకు జరిగాయి. ఈ పోటీల్లో పోతల విజయ్ డానియల్ అసాధారణ ప్రతిభ కనబరిచి రింక్ – 11, రింక్ – 111, రోడ్ – 1 స్పీడ్ రేసుల్లో మూడు బంగారు పతకాలు సాధించి వ్యక్తిగత ఛాంపియన్ గా నిలిచాడు. మధ్యప్రదేశ్ రాష్ట్రం గ్వాలియర్ లో డిసెంబర్ 25 నుంచి 30 వరకు నిర్వహించిన ఎస్ జీఎఫ్ఐ జాతీయ ఛాంపియన్ షిప్ – 2025లో పాల్గొని రోడ్ – 1 స్పీడు రేసులో ఒక బంగారు పతకం గెలుచుకున్నాడు. కేరళలో మే 15 నుంచి 20 వరకు నిర్వహించిన ఎనిమిదవ ర్యాంకింగ్ నేషనల్ ఛాంపియన్ షిప్ లో రెండు బంగారు పతకాలు సాధించి దేశవ్యాప్తంగా ప్రతిభావంతమైన యువ స్కేటర్లలో ఒకరిగా గుర్తింపు పొందారు. 2025లో మొత్తం ఆరు జాతీయ స్థాయి పథకాలు, 8 రాష్ట్ర స్థాయి పథకాలు సాధించారు. మరో ఎనిమిది జిల్లా/ జోనల్ స్థాయి పథకాలు సాధించారు. 2025– 26 విద్యా సంవత్సరంలో మొత్తం 22 పథకాలు సాధించిన పోతల విజయ్ డానియల్ క్రమశిక్షణ, నిరంతర సాధన, క్రీడల పై ఉన్న నిబద్ధతకు ఉత్తమ ఉదాహరణగా నిలిచాడు. ఇతను విజయాలు డాన్ బోస్కో సీబీఎస్ఈ పాఠశాలకు ప్రత్యేక గౌరవాన్ని తీసుకొచ్చాయి. ఈ సందర్భంగా విజయ్ డానియల్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫాదర్ సందీప్ ఇన్నారెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది ప్రత్యేక అభినందించారు.

# నగరంలో తొలిసారి జిల్లా స్థాయి గణతంత్ర వేడుకలకు ముస్తాబైన ఐ.జి.ఎం. స్టేడియం....

● రాష్ట్రస్థాయి వేడుకలు అమరావతిలో ఘనంగా నిర్వహిస్తున్న ప్రభుత్వం... ● ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా తొలి గణతంత్ర వేడుకలు....
● ఐ.జి.ఎం. స్టేడియంలో భారీ ఏర్పాట్లు చేస్తున్న జిల్లా యంత్రాంగం...







**విజయవాడ, జనవరి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి గణతంత్ర దినోత్సవము స్వాతంత్ర దినోత్సవము రాష్ట్ర స్థాయి వేడుకలను రాష్ట్ర ప్రధాన కేంద్రంలోను జిల్లా స్థాయి వేడుకలను జిల్లా ప్రధాన స్థానంలో నిర్వహించేవారు. ఇందులో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో వేడుకలను హైదారాబాద్లోను జిల్లా స్థాయి వేడుకలను కృష్ణాజిల్లా ప్రధాన కేంద్రమైన మచిలీపట్నంలో నిర్వహించేవారు.రాష్ట్ర స్థాయి వేడుకలను ఇప్పటివరకు విజయవాడ నగరంలో నిర్వహించేవారు. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు ఎన్టీఆర్ జిల్లాకు సంబంధించి జిల్లా స్థాయి వేడుకలను నిర్వహించే అవకాశం రాలేదు. ఇటీవల కాలంలో రాష్ట్ర రాజధాని అమరావతి లో నిర్మాణ కార్యకలాపాలు పెరుగుతున్న నేపథ్యంలో అమరాపతి పేరును జాతీయస్థాయిలో బ్రాండింగ్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగంగా రాష్ట్ర విభజన తర్వాత తొలిసారిగా గణతంత్ర దినోత్సవ అమరావతిలో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రాష్ట్రస్థాయి రిపబ్లిక్ డే ఉత్సవాలు అమరావతిలో ఈనెల 26న అత్యంత వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర యంత్రాంగం సమాయత్తమైంది. తొలిసారిగా జిల్లాస్థాయి గణతంత్ర దినోత్సవ ఉత్సవాలు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కేంద్రమైన విజయవాడలో జరుగుతున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అద్భుతమైన ఏర్పాట్లు చేస్తోంది. ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో సోమవారం నిర్వహించనున్న గణతంత్ర వేడుకలలో జిల్లా అభివృద్ధిని సూచించే విధంగా 18 శకటాలను వేడుకలలో ప్రదర్శించేందుకు సిద్ధం చేశారు, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ ముఖ్య అతిథిగా తొలిసారిగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకలలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ప్రజలు పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. జిల్లా చరిత్రలో ఒక గొప్ప కార్యక్రమంగా నిలిచిపోయేలా నిర్వహించేలా వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారుల సమన్వయంతో స్టేడియం లో ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి.ఉత్సవాలు విజయవంతం చేసేందుకు అవసరమైన ప్రతి అంశాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా, ఆర్డీవో కావూరి చైతన్య ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఉదయం 8.30 నిమిషాల నుంచి ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో గణతంత్ర ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఉ.8.66 నిమిషాలకు సగర పోలీస్ కమీషసర్ ఎస్.వి. రాజశేఖర్బాబు ప్రాంగణానికి చేరుకుంటారు. ఉ 9.00 గంటలకు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ప్రాంగణానికి చేరుకుని జాతీయ పతాకాన్ని అవిష్కరిస్తారు. అనంతరం ఉ.9.30 నిమిషాల వరకు వివిధ కంటింజెంట్ నుండి పోలీసుల గౌరవ వందనాలను స్వీకరిస్తారు. ఉ.10.00గంటలకు జిల్లా కలెక్టర్ గణతంత్ర దినోత్సవ సందేశం అందిస్తారు. అనంతరం సాంస్క ృతిక కార్యక్రమాలను నిర్వహించి వివిధ శాఖలలో ఉత్తమ సేవలు అందిస్తున్న జిల్లా స్థాయి అధికారులు ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేస్తారు.

## ఎందరో మహానుభావులు త్యాగ ఫలితమే భారత దేశ స్వాతంత్రం

### శాసనసభ్యులు అరికేపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,జనవరి 25 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ 77వ భారత గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎన్నో మహానుభావుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్రం లభించిందని,ప్రజలు స్వేచ్ఛగా జీవించేందుకు రాజ్యాంగం ఒక వరమని అన్నారు.పేదలకు సంక్షేమ పథకాలు అందడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని పేర్కొన్న ఆయన,శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర,సంతులిత అభివృద్ధికి కట్టుబడి ఉంటానని తెలిపారు.

## డ్రగ్స్,మద్యపాన రహిత సమాజ నిర్మాణం లక్ష్యంగా "3 కె రన్"





**హనుమాన్ జంక్షన్, జనవరి 26(వార్తాప్రభ)**గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఉదయం హనుమాన్ జంక్షన్?లో డ్రగ్స్, మద్యపాన రహిత సమాజ నిర్మాణం లక్ష్యంగా 3 కె రన్ కార్యక్రమాన్ని కనివిని ఎరుగని రీతిలో అత్యంత ఉత్సహంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని బొమ్ములూరు దీపక్ నెక్స్ జెన్, కృష్ణా మిల్క్ యూనియన్ ( విజయా డెయిరీ ) హనుమాన్ జంక్షన్ మెడివ్యాలీ హాస్పటల్ సంయుక్తంగా పి వై గోల్డ్ జిమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. నూజివీడు రోడ్ లోని జిల్లా పరిషత్ హైస్కూల్ నుండి విజయవాడ రోడ్ లోని నారాయణ స్కూల్ వరకు నిర్వహించారు.మళ్లీ నారాయణ స్కూల్ నుండి శాంతి యాత్ర నిర్వహించారు.అతి పెద్ద త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శించారు.హనుమాన్ జంక్షన్ నాలుగు రోడ్ల కూడలిలో మానవాహారం ఏర్పాటు చేశారు. ముందుగా ఈ 3 కె రన్ను బొమ్ములూరు దీపక్ నెక్స్ జెన్ ఎండి అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం , కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు,బిల్డర్ కేతినీడి తేజోమూర్తి, కోచ్ ప్రసన్న, స్టేట్ ఛాంపియన్ పరిశ మురళీ, మెడివ్యాలీ ఎం డి చక్రవర్తి పంఛకర్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా నెక్స్ జెన్ ఎం డి అడుసుమిల్లి వెంకట సుబ్రమణ్యం మాట్లాడుతూ నేటి జీవన విధానం లో ఆరోగ్యం ఎంతో విలువైనదని అన్నారు.క్రీడలకోసం క్రీడాకారుల అభివృద్ధి కోసం గత సంవత్సర కాలంలో కోటి రూపాయలు వరకు డొనేట్ చేశామన్నారు.స్కిల్ ఉన్న క్రీడాకారులు మీ దృష్టిలో ఎవరైనా ఉంటే ఇంటర్నేషనల్ స్థాయికి వెళ్ళినా విమాన చార్జీలతో సైతం పూర్తిగా తామే భరిస్తామని క్రీడాకారుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.విజయ డెయిరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ"రేపటి కోసం ..మీ ఆరోగ్యం కోసం" అనే నినాదంతో ఈ 3 కె రన్?ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.మానవ జీవన విధానంలో ఆరోగ్య పరిరక్షణ అత్యంత కీలకమైన అంశమని ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.ప్రతి రోజూ వ్యాయామం చేయడం ద్వారా చక్కటి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ప్రతి పౌరుడి పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. 3 కే రన్ లో పాల్గొన్న వారందరికీ మెడల్స్ అందించారు. విజేతలైన వారికి గోల్డ్ మెడల్స్ బహూకరించారు.

## యాదవ జాతి ఐక్యతకు, అభివృద్ధికి కృషి చేద్దాం.

### అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చింకా నారాయణ యాదవ్



**విజయవాడ,జనవరి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక కానూరులో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చింకా నారాయణరావు యాదవ్ అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ ఏర్పాటు చేయడమైనది.ఈ సందర్భంగా గ్రామ గ్రామన యాదవ సంఘ నిర్మాణం చేపట్టి యాదవ జాతి ఐక్యతకు అభివృద్ధికి సంక్షేమానికి తోడ్పడతాయని, పేద మధ్య తరగతి వర్గాల విద్యార్థులకు వృత్తి నైపుణ్యంలో శిక్షణ ఇచ్చి వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరడం,యాదవులకు ఎక్కడ ఏ సమస్య వచ్చినా సంఘ పరంగా అండగా ఉంటామని, యాదవ జాతికి అవసరమైన యాదవ భవన్ నిర్మాణం, యాదవ హాస్టల్ కొరకు ప్రభుత్వంలోని యాదవ పెద్దల ద్వారా ప్రయత్నిస్తామని తెలిపారు.త్వరలోనే అన్ని జిల్లాలలో పర్యటించి అఖిల భారత యాదవ మహాసభ నీ బలోపేతం చేస్తామని తెలిపారు.రాష్ట్ర యాదవ మహాసభ మాజీ ఉపాధ్యక్షులు వెంకట సత్యనారాయణ యాదవ్ ముఖ్య అతిధి గా పాల్గొన్న ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ యూత్ అధ్యక్షులు గా ఆలా అనంతరామయ్య యాదవ్, పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ చైర్మన్ గా కొలుసు మోహన్ యాదవ్,జనరల్ సెక్రటరీలుగా పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, యర్రాకుల శ్రీనివాస్ యాదవ్, బొడ్డు పైడిరాజు యాదవ్వైస్ ప్రెసిడెంట్ లుగా జే.వి. కృష్ణయ్య యాదవ్, అల్లు వెంకట రమణారావు యాదవ్ , తోకల రామక్రిష్ణ యాదవ్, మిగతా కార్యవర్గం ఎన్నుకోబడింది....



రెండవ సారి జనరల్ సెక్రటరీ గా ఎన్నికైన పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ నియామక పత్రం అందచేస్తున్న రాష్ట్ర అధ్యక్షులు

## డి.ఆర్.ఓ ఖాజావలికి రాష్ట్ర స్థాయి అవార్డు



**గుంటూరు, జనవరి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి):** జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి ఉత్తమ ఎలక్టోరల్ విధానాలను అమలు చేసినందుకు రాష్ట్ర స్థాయి అవార్డును అందుకున్నారు. విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చేతుల మీదుగా అవార్డును ఆదివారం అందుకున్నారు. ఈ ఏడాది "నా భారత్ – నా ఓటు" థీమ్ తో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రియాశీలకంగా పనిచేయడంతో జిల్లా రెవిన్యూ అధికారికి అవార్డు లభించింది.

## చింతల సీతారామయ్య చోరవతో నిరసన విరమించన పారిశుద్ధ్య కార్మికులు...



**పెనుగంచిప్రోలు, జనవరి 25( వార్త ప్రభ)** గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు రెండు నెలల నుండి జీతాలు అందక పోవడంతో రెండు రోజులుగా నిరసన చేస్తున్నారు. జీతాలు ఇవ్వకపోవడంతో పారిశుధ్య కార్మికులు దీక్ష చేస్తున్నారన్న విషయం తెలుసుకొన్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, కార్మికుల తో మాట్లాడి,ఈవోపీఆర్డీ తో మాట్లాడి ఈవో శ్యాం కుమార్ తో మాట్లాడి సమస్యను సావధానంగా పరిష్కరించారు. అంతటితో పారిశుద్ధ్య కార్మికులు నిరసన విరమిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు, లగడపాటి ప్రవీణ్ లు పాల్గొన్నారు....

## విచ్చలవిడిగా మెడికల్ మాఫియా

● ఫార్మసిస్టుల ఉపాధికి గండి ● అనర్హులతో ఔషధాల విక్రయం ● డ్రగ్స్ ట్రేడ్ మాఫియా వెనుక అవినీతి దందా ● ఫార్మసీ కౌన్సిల్ ఒత్తాసు పలికిన అధికారులపై చర్యలేవి ? ● 30న నిరుద్యోగ రణభేరికి భారీగా తరలిరావాలి ● సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య



**విజయవాడ, జనవరి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో మెడికల్ మాఫియా విచ్ఛలవిడిగా పెరిగిపోతోందని, ఇందుకు నిదర్శనంగా ఫార్మసీ నిరుద్యోగ వృత్తి నిపుణుల సర్టిఫికెట్లు అద్దెకు తీసుకొని వారి పేరుపై లైసెన్సులు పొంది ఔషధ దుకాణాల కార్యకలాపాలను నిర్వహించడమేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య స్పష్టం చేశారు. లక్షలాది మంది ఫార్మసిస్టుల ఉపాధి అవకాశాలను ఫార్మసీ కౌన్సిల్ గండికొడుతోందని ఆయన ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆదివారం ఈశ్వరయ్య ఒక ప్రకటన విడుదల చేశారు. ఔషధ నియంత్రణ శాఖ, డ్రగ్స్ ట్రేడ్ మాఫియాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించడంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమైందన్నారు. ఒక వైపు రాష్ట్రంలోని 60వేల మందుల దుకాణాల రికార్డుల్లో ఫార్మసిస్టులను ఉద్యోగులుగా చూపిస్తూ..మరోవైపు చదువు రానివారితో ఔషధాల్ని విక్రయిస్తూ ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్న డ్రగ్స్ ట్రేడ్ మాఫియా వెనుక ఏటా రూ.1000కోట్ల లంచాలు, అవినీతి భాగోతం వ్యవహారం తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇటీవల జరిగిన ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికల్లోనూ సదరు డ్రగ్స్ ట్రేడ్ మాఫియాకు ఒత్తాసు పలికిన అధికారులపై సీపీఐ ఇప్పటికే ఫిర్యాదు చేసిందని గుర్తుచేశారు. విచారణ జరగకుండా కౌన్సిల్ మెంబర్ల నియామక ఉత్తర్వుల్ని దొడ్డిదారిన ఇవ్వడానికి ప్రయత్నిస్తే సీపీఐ తీవ్రంగా పరిగణిస్తుందని హెచ్చరించారు. ఫార్మసిస్టుల అద్దె సర్టిఫికెట్ల మాఫియాలను అడ్డుకుంటే ప్రత్యక్షంగా ఇప్పటికిప్పుడు 60వేల ఉద్యోగాలు రావడంతో పాటుగా వారి వేతనాలు మహారాష్ట్ర, కేరళ తరహాగా 60 నుంచి 70శాతం మేరకు పెరిగి ప్రతి ఒక్కరికీ రూ.25వేలకుపైగా కనీస వేతనం వచ్చే అవకాశాలు వున్నాయని, ఈ మేరకు తాను ఇప్పటికే నిపుణులతో చర్చించి ఒక నివేదిక తయారు చేసుకున్నానని ఈశ్వరయ్య వివరించారు.ఈనెల 30వ తేదీన విజయవాడలో ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి తలపెట్టిన నిరుద్యోగ రణభేరికి పెద్దఎత్తున నిరుద్యోగులు, యువత తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ రణభేరిలో అపరిష్కృతంగా ఉన్న మూకుమ్మడిగా ఉద్యోగాల భర్తీతోపాటు శాఖల వారీ, విభాగాల వారీ, అంశాలవారీ వివిధ ఉద్యోగాల భర్తీకిగాను రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. రెవెన్యూ, విద్య, వైద్యారోగ్య, మునిసిపల్ తదితర ప్రతి ప్రభుత్వ శాఖలలో దీర్ఘకాలంగా ఖాళీగా వున్న ఉద్యోగాలను తక్షణమే ప్రభుత్వం భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నాడు బాబు వస్తే జాబ్ అనే నినాదంతో నిరుద్యోగుల్లో ఆశలు నింపి..వారి ఓట్లు దండుకొని చంద్రబాబు ప్రభుత్వం గెలిచిందన్నారు. అధికారం చేపట్టి దాదాపు 20 నెలలు అవుతున్నప్పటికీ..ఎన్నికల మేనిఫెస్టోల్లో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా దగా చేశారన్నారు. 'ఇదిగో జాబ్ కాలెండర్...అదిగో జాబ్ కాలెండర' అంటూ ప్రభుత్వం కాలయాపన చేయడం పట్ల తీవ్రంగా తప్పుపట్టారు. నిరుద్యోగ భృతి ఇస్తామని, యువతలో ప్రతి ఒకరికీ ఉద్యోగ అవకాశాల్ని కల్పిస్తామన్న హామీని అమలు చేయకపోవడంతోపాటు గత ప్రభుత్వాలు ఇచ్చిన ఉద్యోగాలను సైతం తొలగించడం మినహా..ఈ ప్రభుత్వం చేసిందేమీ లేదనేదీ స్పష్టమవుతోందన్నారు.రణభేరి ఒక్క రోజు ప్రక్రియ ఉద్యమం కాబోదని, ఇప్పటి నుంచి దశలవారీగా ఉద్యోగ ఉపాధి అవకాశాలపై వివిధ వృత్తుల, రంగాల నిరుద్యోగ యువకులతో, వారి వారి వృత్తి పరమైన సంఘాలతో సహా కళాశాలల, విశ్వవిద్యాలయాల విద్యార్థి సంఘాలతో కలిసి ఉమ్మడి కార్యాచరణ చేపట్టడానికి సీపీఐ రాష్ట్ర శాఖ ఒక ప్రణాళిక సిద్ధం చేస్తుందని ఈశ్వరయ్య వివరించారు. ప్రభుత్వ రంగాలోనే కాదనీ, ప్రైవేట్ రంగంలోనూ విద్యా, ఉపాధి అవకాశాలకోసం సీపీఐ పోరాడుతుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ప్రతి ఉద్యోగాల అవకాశాన్ని విశ్లేషించి, ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేలా, ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ప్రతేటా జాబ్ క్యాలెండర్ అంటూ ఊదరగొట్టి హామీ ఇచ్చిన జాబ్ క్యాలెండర్, నియామక ప్రకటనల కోసం సీపీఐ పక్షాన నిరుద్యోగ రణభేరిని నిరంతరం కొనసాగిస్తుందని ఈశ్వరయ్య తెలిపారు.పార్టీలకతీతంగా నిరంతరం అలుపెరగని పోరాటాలతో, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండగా ప్రజా ఉద్యమాలకు సీపీఐ మమేకం అవుతుందని, ఈ నిరుద్యోగ రణభేరికి అందరూ నిరుద్యోగులు వారి తల్లిదండ్రులు హాజరవ్వాలని కోరారు. ఫార్మసిస్టుల మాదిరిగానే మిగతా నిరుద్యోగ వృత్తి నిపుణుల విషయంలో ఆయా సంఘాలతో చర్చించి ప్రత్యేక నిరుద్యోగ రణభేరి కార్యక్రమాలు జరపాలన్న యోచనలో సీపీఐ ఉందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం స్పందించి మెడికల్ మాఫియా నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, ప్రధానంగా ఫార్మసిస్టులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అడ్డంకిగా ఉన్న మాఫియాకు అడ్డకట్ట వేయాలని కోరారు. లక్ష మంది ఫార్మసిస్టుల ఉపాధి అవకాశాలను గండికొడుతున్న ఫార్మసీ కౌన్సిల్, ఔషధ నియంత్రణ శాఖ, డ్రగ్స్ ట్రేడ్ మాఫియాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డగ్స్ ట్రేడ్ మాఫియా అవినీతి భాగోతంపైన, ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికల్లోనూ సదరు డ్రగ్స్ ట్రేడ్ మాఫియాకు వత్తాసు పలికిన అధికారులపైన సమగ్ర విచారణ నిర్వహించి ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## చిన్నారి ఆపరేషన్ కోసం రావెళ్ల ఉదయ్ ఆర్థిక సహాయం.

### రావెళ్ళ కృష్ణ సేవా సమితి తోడ్పాటు.

**చల్లపల్లి : అవనిగడ్డ: జనవరి 25(వార్తాప్రభ ప్రతినిధి)** చల్లపల్లి మండలం వెలివోలు గ్రామానికి చెందిన జంపాన సాంబశివరావు కుమార్తె నాలుగేళ్ల అనుదీప్తికి గుండె ఆపరేషన్ చేయాల్సి ఉండగా, నిరుపేద కావటంతో రావెళ్ల కృష్ణసేవాసమితి చైర్మన్ రావెళ్ల ఉదయ్ కుమార్ రూ.15వేల ఆర్థికసాయం అందించారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.రెండు లక్షలు మంజూరు కాగా, ఆపరేషన్ కు మరో రూ.రెండు లక్షలు అవసరమైంది. దీంతో విషయం తెలుసుకున్న ఉదయ్ కుమార్ తనవంతు సాయంగా రూ.15వేలు అందచేశారు. దాతలు చిన్నారి ఆపరేషన్ కు సాయం అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. మేకావారిపాలెం పిఏసిఎస్ చైర్ పర్సన్ గుత్తికొండ వంశీకృష్ణ, రావెళ్ళ కృష్ణ సేవా సమితి ప్రతినిధి పరుచూరి సురేష్ తదితరులు ఉన్నారు.



## పల్లకిల్లో వచ్చే దారిని పరిశీలిస్తున్న ఉత్సవ కమిటీ చైర్మన్

**పెనుగంచిప్రోలు, జనవరి 25( వార్త ప్రభ)** శ్రీ తిరుపతమ్మ అమ్మవారు సహదేవాత మూర్తులు జగ్గయ్యపేట లో రంగులు ముగించుకొని కాలినడకన పల్లకిల్లో జగ్గయ్యపేట నుంచి చిలకలు,భీమవరం ,లింగగూడెం,మీదుగా పెనుగంచిప్రోలు వచ్చు మార్గమును ఉత్సవ కమిటీ సభ్యుడు చంచు రమేష్ బాబు త్వరిత గతిన పనులు పూర్తి చేయాలి అధికారులకు తగు సూచనలు జారీ చేశారు...



# ప్రజల మంచి కోసం ఎవరు ముందుకొచ్చిన స్వాగతిస్తాం : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● రూ.30 లక్షల వెనిగండ్ల ఫౌండేషన్ నిధులతో టిడ్కో కాలనీలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు.. కూటమి నేతలతో కలిసి ప్లాంట్ ప్రారంభించి పురపాలక సంఘానికి అప్పగించిన ఎమ్మెల్యే రాము -సుఖద దంపతులు..





**గుడివాడ,జనవరి 25 (వార్తాప్రభ) :** గుడివాడ ప్రజల సమస్యల పరిష్కారానికి దాతలు, స్వచ్ఛంద సంస్థలు ఇలా ఎవరు ముందుకు వచ్చిన స్వాగతిస్తామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ టిడ్కో కాలనీలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా రూ॥ 30 లక్షల డిస్టిక్ మినరల్ ఫండ్స్ నిధులతో చేపట్టనున్న నాలుగు పవర్ బోర్ వెల్స్ నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించి ఎమ్మెల్యే రాము శంకుస్థాపన చేశారు. అనంతరం వెనిగండ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ॥ 30 లక్షల నిధులతో నిర్మించిన వెనిగండ్ల మినరల్ వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే రాము -సుఖద దంపతులు ప్రారంభించారు. ప్లాంట్ లో ఏర్పాటు చేసిన అత్యాధునిక యంత్ర సామాగ్రిని పరిశీలించిన ఎమ్మెల్యే రాము దంపతులు.. సురక్షిత త్రాగునీరు అందించే ఐదు రూపాయల మినరల్ వాటర్ కాయిన్ బాక్స్ ద్వారా స్థానికులకు మినరల్ వాటర్ టిన్నులు అందించారు. టిడ్కో కాలనీలో ఫ్లాట్లు అప్పగించారు గాని, కనీసం తమకు ఇంటి వినియోగానికి అవసరమైన నీటి వసతులు కల్పించలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ గత చేతకాని ప్రభుత్వ విధానాలతో అస్తవ్యస్తంగా ఉన్న టిడ్కో కాలనీ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామన్నారు. కనీస అవసరాలకు నీటిని అందించే ఆస్కారం లేకుండా గత ప్రభుత్వం ఫ్లాట్లను ఇవ్వడం దారుణం అన్నారు. టిడ్కో కాలనీలో వేలాది మంది పడుతున్న ఇబ్బందులన్నిటినీ పరిష్కరించలేకపోయినా.. వివిధ శాఖల నుండి నిధులు తీసుకొచ్చి ప్రధాన సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. వెనిగండ్ల ఫౌండేషన్ కన్వీనర్ సుఖద మాట్లాడుతూ టిడ్కో కాలనీ సమస్యలు పై ఎమ్మెల్యే రాము మాటలు విన్న తాను స్వయంగా కాలనీలో పర్యటించి స్థానిక నివాసితులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నట్లు తెలిపారు. ఎక్కువమంది త్రాగునీటి సమస్యలు ప్రస్తావించడంతో, తమ వంతు సహాయం అందించాలని ముందుకు వచ్చామన్నారు. పూర్తి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, అన్ని అనుమతులతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. భవిష్యత్తు తరాల అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, గంటకు 4వేల లీటర్ల సామర్థ్యం కలిగిన ప్లాంట్ ఏర్పాటు చేసామన్నారు. ప్లాంట్ ఏర్పాటుకు సహకరించిన సన్నిహితులు, కుటుంబ సభ్యులకు ఫౌండేషన్ కన్వీనర్ సుఖద ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్డబ్ల్యుసి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, టిడిపి నాయకులు లింగం ప్రసాద్, డాక్టర్ గోర్జి సత్యనారాయణ, పంద్రాజు సాంబయ్య, సిరిపురపు తులసీ రాణి, కొడాలి రామరాజు, చేకూరు జగన్మోహన్రావు, నిరంజన్, సయ్యద్ జబీన్, గోవాడ శివ, కటారి రాంబాబు, గుడివాడ జోన్స్, వంగపండు ఆదినారాయణ, దేవరపల్లి కోటి, రామిదేని వేణుబాబు, అడుసుమిల్లి శ్రీనివాస్, షేక్ ఇబ్రహీం, జనసేన నాయకులు పాలంకి సారథి, మున్సిపల్ అధికారులు, స్థానిక నివాసితులు తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టారాజ్యంగా అక్రమ లే అవుట్లు !

## మల్లాయిపాలెం -టిడ్కో కాలనీ సమీపంలో 7 ఎకరాల్లో అక్రమ వెంచర్..





**గుడివాడ,జనవరి 25 (వార్తాప్రభ) :** గత వైసీపీ ప్రభుత్వంలో ఇష్టారాజ్యంగా అక్రమ లే అవుట్లు వెలిశాయి.. రియల్ఎస్టేట్ పేరుతో కొందరు దందా సాగించారు. ఈ క్రమంలోనే అనుమతులు లెక్క చేయకుండా లే అవుట్లు వేసి అక్రమ మార్గంలో డబ్బు సంపాదించాలన్న ఆలోచనతో యథేచ్ఛగా చర్యలకు ఉపక్రమించిన ఓ వైకాపా నాయకుడు గుడివాడ మండల పరిధిలో టిడ్కో కాలనీ సమీపంలో సుమారు 7 ఎకరాల్లో అక్రమ లే అవుట్ వేస్తున్నట్ల ఆరోపణలు వెలువెత్తున్నారు. ఇలాంటి వెంచర్లు, అక్రమాలపై కూటమి ప్రభుత్వం వచ్చి రాగానే చర్యలకు ఉపక్రమించిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిళ్ల కారణంగా వాటిపై చర్యలు తీసుకోవడంలో వెనుకంజ వేస్తున్నారన్న విమర్శలున్నాయి.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే భూ ఆక్రమణలు, అక్రమ లే అవుట్లపై చర్యలు ఉంటాయనుకున్నా ఆ స్థాయిలో అధికారులు ఆక్రమణలపై చర్యలు తీసుకోవడంలో వెనుకంజ వేస్తుండడంపై పలు విమర్శలకు తావిస్తోంది. గుడివాడ పట్టం రోజురోజుకు విస్తరిస్తోంది. ఈ నేపథ్యంలో టిడ్కో కాలనీ పరిధిలో సుమారు 7 ఎకరాలలో అక్రమ లే అవుట్ ఉన్నట్లు అధికారులు గుర్తించడం.. వాటిపై చర్యలు తీసుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఈ అక్రమ లే అవుట్పై అధికారులు ఏ విధమైన చర్యలు చేపడతారో వేచి చూడాల్సిందే.. !

**అక్రమ లే అవుట్లపై చర్యలు తప్పవు.. :** అనధికార అక్రమ లే అవుట్లలో స్థలం లేదా ప్లాట్లు వేసినా చట్ట విరుద్ధమని వాటిపై చర్యలు తప్పవు.. పాట్ల అమ్మకం, కొనుగోలు వీలు లేకుండా రిజిస్ట్రేషన్లు చేయబడవు. ఎలాంటి భవన నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయబడవని, అనధికారికంగా లే అవుట్లు వేసి అమ్మకాలు చేస్తే స్థల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామనీ మండల రెవిన్యూ అధికారులు హెచ్చరిస్తున్నారు..

# గుడివాడ అభివృద్ధికి ప్రాధాన్యత నివ్వండి..

## -యువనేత మంత్రి లోకేష్ కు విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..

**గుడివాడ,జనవరి 25 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గం లోని సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని.. టిడిపి యువ నేత మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విజ్ఞప్తి చేశారు. దావోస్ పర్యటనను విజయవంతంగా ముగించిన మంత్రి లోకేష్ ఆదివారం సాయంత్రం స్వదేశానికి చేరుకున్నారు. గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో మంత్రి లోకేష్ కు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ తో కలిసి, ఎమ్మెల్యే రాము పుష్పగుచ్ఛం అందిస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గుడివాడ సమస్యలపై మంత్రి లోకేష్ తో కొద్దిసేపు ఎమ్మెల్యే మాట్లాడారు. గుడివాడలో జాతీయ బాలికల కబడ్డీ పోటీ విజయవంతం అయ్యాయని.. మరిన్ని జాతీయ పోటీలు నిర్వహించే అవకాశం గుడివాడకి ఇవ్వాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా గుడివాడ సమస్యలను మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే రాము తెలిపారు. గుడివాడలో సమస్యల పరిష్కారానికి సీఎం చంద్రబాబు,



డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ ల సహకారంతో శక్తి వంచనా లేకుండా కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే రాము అన్నారు. పలువురు ఉమ్మడి జిల్లా టిడిపి నాయకులు, మంత్రి లోకేష్ కు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

# ఓటు హక్కుపై అందరికీ అవగాహన అవసరం

● గుడివాడలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీ, విద్యార్థులకు బహుమతులు, బీఎల్ఓలకు అవార్డులు, సీనియర్ ఓటర్లకు సత్కారం






**గుడివాడ,జనవరి 25 (వార్తాప్రభ) :** జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని గుడివాడ పట్టణంలో ఏజీకే పాఠశాల నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాఠశాల విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, బీఎల్ఓ సూపర్వైజర్లు, బీఎల్ఓలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా "ఓటు మన హక్కు – మన బాధ్యత", "ప్రతి ఓటు విలువైనది" వంటి నినాదాలతో ప్రజల్లో ఓటు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు రైటింగ్, డ్రాయింగ్, స్పీకింగ్ పోటీలు నిర్వహించి, ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. చిన్న వయస్సు నుంచే ప్రజాస్వామ్య విలువలు తెలుసుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆర్డీవో జీ. బాల సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి అర్హత కలిగిన పౌరుడు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహర్, తహసీల్దార్ కిరణ్ కుమార్ పాల్గొని ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ప్రాధాన్యతను వివరించారు. అలాగే దీర్ఘకాలంగా ఓటు హక్కును వినియోగిస్తూ ప్రజాస్వామ్యానికి సేవలందించిన సీనియర్ ఓటర్లను సత్కరించి ఘనంగా అభినందించారు. ఇది యువతకు ఆదర్శంగా నిలుస్తుందని అధికారులు పేర్కొన్నారు. ఇక, ఓటర్ల జాబితా సక్రమంగా తయారు చేయడంలో ఉత్తమ సేవలు అందించిన బీఎల్ఓ సూపర్వైజర్లు మరియు బీఎల్ఓలకు అవార్డులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆపత్కాలంలో టిడిపి కుటుంబ సభ్యులకు పార్టీ అండగా : ఎంపి కలిశెట్టి, ఎమ్మెల్యే రాము లు

● టీడీపీ నేత పొగిరి రమణ భౌతిక గాయానికి నివాళులర్పించిన ఎంపీ, ఎమ్మెల్యే కూటమి నాయకులు..



**గుడివాడ,జనవరి 25 (వార్తాప్రభ) :** ఆపత్కాలంలో టీడీపీ కుటుంబ సభ్యులకు పార్టీ నాయకత్వం అన్నివేళలా అండగా ఉంటుందని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుండెపోటుతో మరణించిన టిడిపి నాయకుడు, శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థాన ధర్మకర్తల కమిటీ సభ్యుడు పొగిరి రమణ భౌతికకాయానికి గణేష్ నగర్ కాలనీలోని ఆయన స్వగృహంలో ఎంపీ అప్పలనాయుడు, ఎమ్మెల్యే రాము లు ఆదివారం ఉదయం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పిన నాయకులు, అన్నివేళల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ దశాబ్దాలుగా టిడిపిలో క్రియ శీలకంగా పని చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పొగిరి రమణ ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఎంపీ అప్పలనాయుడు మాట్లాడుతూ కుటుంబ సభ్యుడు రమణ మృతి బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ ఎస్ డబ్ల్యూసి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి అధ్యక్షులు వాసే మురళి, దానేటి సన్యాసిరావు, గుడివాడ జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్ రావు, కొడాలి రామరాజు, జనసేన నాయకులు వెంకట్ తదితరులు రమణ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# మాజీ మంత్రి జోగి రమేష్ పై ఫైర్ అయిన ఎమ్ ఎల్ ఎ కాగిత



**పెడన,జనవరి 25 (వార్తాప్రభ) :** అక్రమ మద్యం కేసు లోబెయిల్ పై విడుదలైన మాజీ మంత్రి జోగి రమేష్ అడ్డంగా దొరికిపోయి అవాకులు చవాకులు పేలుచున్నారని శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ ఫైర్ అయ్యారు. ఆదివారం ఆయనఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేసారు. జోగి రమేష్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై యువ నేత నారా లోకేష్ పై వ్యాఖ్యలను కాగిత ఖండిస్తూ అన్యాయంగా కేసులో ఇరికించారని మాట్లాడటం చూస్తుంటే జోగి రమేష్ కు మానసిక స్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అని కాగిత అన్నారు.. మద్యం కేసులో అన్ని ఆధారాలతో సిట్ బృందం కేసు బుక్ చేస్తే జోగి బ్రదర్స్ 83 రోజులు జైలు అను భవించి బెయిల్ పై బయటకు వచ్చి ఈరోజు జగన్ మెప్పుకోసం నోరు హద్దు అదుపు లేకుండా మాట్లాడటం చాలా సిగ్గుచేటు అని కాగిత అన్నారు ..తప్పు చేసిన వారు శిక్ష అన-ుభవించక తప్పదు అని చట్టం తన పని తాను చేసుకు పోతుంది అని కాగిత అన్నారు.... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అవాకులు చవాకులు పేలు చున్న జోగి రమేష్ కు రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారు అని కాగిత అన్నారు. చంద్రబాబునాయుడు ని విమర్శిస్తే ఆకాశం మీద ఉమ్ము వేస్తే అది మీ మీదే పడుతుంది అని కాగిత అన్నారు.. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతూ వివిధ దేశాల వారితో ఒప్పందాలు కుదురుచుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పరు-స్తుంటే ఓర్వలేని ఈ జగన్మోహన్ రెడ్డి బృందం సిగ్గుమాలిన మాటలు మాట్లాడుతూ పిచ్చిప్రాలాపన చేస్తున్నారూ ..గతంలో అగ్రి గోల్డ్ భూములు వ్యవహారంలో అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకుని తండ్రికి తగ్గ తనయుడు రిజిస్ట్రేషన్ చేయించుకున్న సంగతి ప్రజలకు తెలియదు అనుకుంటున్నారా ...దొంగ రిజిస్ట్రేషన్ చేసుకుని అక్రమ సంపాదన సంపాదించడమే ధ్యేయంగా జోగి కుటుంబం ఉందని కాగిత అన్నారు . అలాగే ఈరోజు అక్రమ మద్యంపై కూడా శిక్ష అనుభవించి బయటికి వచ్చి ప్రజలను భయభ్రాంతులను గురిచేయాలని ఉద్దేశంతో జోగి రమేష్ మాట్లాడుతున్నారని, నీ పిచ్చిప్రాలాపనకు భయపడే వారు ఎవరూ లేరు అని మీ అక్రమ మధ్య వ్యాపారం ఏ విధంగా జరిగిందో ప్రజలు ఇప్పటికే తెలుసుకున్నారు అని పెడన శాసనసభ్యులకు కృష్ణ ప్రసాద్ అన్నారు, పట్టాదారు పాసుపుస్తకాలపై మాజీ మంత్రి పేర్ని నాని వ్యాఖ్యలను పెడన శాసనసభ్యులు తీవ్రంగా తప్పు పట్టారు. రాజముద్రతో పంపిణీ చేసిన పట్టాదారు పాసుపుస్తకాలపై మాజీ మంత్రి పేర్ని నాని కి అవగాహన లేదు అని కాగిత అన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలపై జగన్మోహన్ రెడ్డి ఫోటోలు పెట్టి కోట్ల రూపాయలు దండుకున్నది వాస్తవం కాదా అని కాగితఅన్నారు. చంద్రబాబు నాయుడు రైతు మేలుకోరి పట్టాదారి పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తుంటే ఈ ఘనత మాది అని చెప్పుకోవడం సిగ్గుచేటు అని కాగిత అన్నారు.. ప్రభుత్వం మీలాంటి అవినీతి పనులపై దృష్టి పెట్టిందని ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు నిరంతరం ప్రయత్నిస్తున్నారు అని కాగిత అన్నారు.

# మానవత కలిదిండి శాఖ ఆధ్వర్యంలో పరిమళిస్తున్న మానవత్వం..



**గుడివాడ,జనవరి 25 (వార్తాప్రభ) :** ఆదివారం ఉదయం స్థానిక కలిదిండి మార్కెట్ యార్డు నందు మానవత కలిదిండి శాఖ జనవరి నెల సమావేశము అధ్యక్షులు నూకల శ్యామలరావు గుప్తా అధ్యక్షతన నిర్వహించారు. తొలుత మానవతా రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు ధర్మపత్ని కీ.శే. మారుబోయిన సూర్య నాగమణి చిత్రపటమునకు సభ్యులందరూ పూలమాలవేసి నివాళులు అర్పించారు. తరువాత కోరుకొల్లు గ్రామానికి చెందిన పేద విద్యార్థి మానికొండ జార్జి ముల్లర్ కు ఉన్నత చదువులు నిమిత్తం రూ.5,000/- లు.. అలాగే కాళ్ళపాలెం గ్రామానికి చెందిన గూడూరి చిన వెంకన్న కు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5,000/- లు ఆర్థిక సహాయం చేయడం జరిగినది. అనంతరం కార్యవర్గ సభ్యులకు, డైరెక్టర్లకు 2026 సం॥ క్యాలండర్ మరియు గడియారం లు బహుకరించడమైనది. ఈ సమావేశంలో మానవతా కార్యవర్గ సభ్యులు, డైరెక్టర్లు, అభిమానులు పాల్గొన్నారు.

# బెస్ట్ సూపర్వైజర్ గా తహసీల్దార్ శశి కుమార్...

## -బెస్ట్ బి ఎల్ ఓ గా నాగరాజు....




**కృత్తివెన్ను,జనవరి 25 (వార్తాప్రభ) :** భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో కృత్తివెన్ను మండలంలో ఓటర్ల నివేదికలకు సంబంధించి ఉత్తమ ప్రతిభను ఘనపరిచిన కృత్తివెన్ను మండల డిప్యూటీ తహసీల్దార్ శశికుమార్ కు భారత ఎన్నికల సంఘం తరపున సంబంధిత అధికారు లు బెస్ట్ సూపర్వైజర్ అవార్డును ఓటర్ల దినోత్సవం సందర్భంగా అందజేశారు. అలాగే ఓటర్ల నివేదిక విషయంలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన వీఆర్వో నాగరాజుకు ఉత్తమ బి ఎల్ ఓ గా ప్రతిభ ప్రశంసా పత్రం, అవార్డును భారత ఎన్నికల సంఘం తరపున సంబంధిత అధికా రులు అందజేశారు. ఉత్తమ సూపర్వైజర్ గా ప్రశంసా పత్రం సాధించిన శశి కుమార్ ను, ఉత్తమ బి ఎల్ ఓ గా ప్రశంస పత్రాన్ని సాధించిన తమ్మినేడి నాగరాజును పలువురు ఉన్నత అధికారులు, రాజకీయ నాయకులు, మీడియా మిత్రులు అభినందనలు తెలియజేశారు....

# కుంటముక్కల గ్రామంలో జాతీయ ఓటర్ల దినోత్సవం

## -సీనియర్ సిటిజన్స్ కు ఘన సన్మానం

**జి.కొండూరు,జనవరి 25 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని కుంటముక్కల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం స్థానిక రెవిన్యూ శాఖ అధికారుల ఆధ్వర్యంలో 16వ జాతీయ ఓటర్స్ దినోత్సవ వేడుకలు "ఇండియా మై ఓట్" అనే థీమ్ తో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి లంక నాగేశ్వరరావు, కుంటముక్కల పిఎసిఎస్ చైర్మన్ సుఖవాసి శ్రీహరి గ్రామంలో ఎక్కువసార్లు ఓటు హక్కు వినియోగించుకున్న సీనియర్ సిటిజన్స్ ను ఘనంగా సన్మానించారు. శాలువాతో సన్మానించి, నూతన




ఎపిక్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి వెంకట్రావు, వీఆర్వో రమేష్ సచివాలయ సిబ్బంది శిరీష తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నాగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి ఏర్పాట్లకు సన్నాహాలు..

**కృత్తివెన్ను,జనవరి 25 (వార్తాప్రభ) :** ఈనెల 28వ తేదీ శ్రీ నాగేశ్వర స్వామి వారి మహాశివరాత్రి వాహన పార్కింగ్ తాత్కాలిక షాపుల అద్దె లైసెన్స్ టెండర్ కం బహిరంగ వేలం (కృత్తివెన్ను మండలంలో కృత్తివెన్ను గుడి దెబ్బ లో కొలువై ఉన్న శ్రీ దుర్గా పార్వతీ సమేత నాగేశ్వర స్వామి వారి వార్షిక మహాశివరాత్రి మహోత్సవాలు ఫిబ్రవరి 14వ తేదీ నుండి 18వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించడంగాను మహాశివరాత్రి మహోత్సవాల్లో దర్శనం విచ్చేయు భక్తుల వాహనములకు పార్కింగ్ లైసెన్స్ ,తాత్కాలిక షాపులు అద్దె లైసెన్స్ మరియు జెయింట్ వీల్ లైసెన్స్ బహిరంగ వేలం ఈనెల 28వ తేదీ బుధవారం మధ్యాహ్నం 3గంటలకు డిపార్ట్మెంట్ అధికారులు, ఆలయ చైర్మన్ మరియు ధర్మకర్తల సమక్షంలో నిర్వహించబడును .కావున ఆసక్తి గలవారు తగిన ధరావత్ చెల్లించి పాట లో పాల్గొనవలసిందిగా ఆదివారం ఒక ప్రకటన లో ఆలయ ఇ ఓ శింగనపల్లి శ్రీనివాసరావు కోరారు. పాట షరతులకు మిగిలిన వివరములకు ఈవో సెల్ నెంబర్ 9866631608 సంప్రదించవలసినదిగా ఈవో కోరి ఉన్నారు.

# ప్రమాదాలు జరుగుతున్నా..పట్టించుకోరా....?

● కోడూరులో ప్రమాదాలకు నిలయంగా మారిన ఆర్ అండ్ బి రహదారి ● గ్రామంలో రెండువైపులా ఆక్రమణకు గురైన ఆర్ అండ్ బి రహదారి ● ప్రమాదాల బారిన పడుతున్న ద్విచక్ర వాహనదారులు ● పట్టించుకునే నాథుడేడి....?







**జి.కొండూరు(కోడూరు):ఎన్టీఆర్ జిల్లా,జనవరి 25 (వార్తాప్రభ) :** జి.కొండూరు మండల పరిధిలోని కోడూరు గ్రామంలో విజయవాడ విస్సన్నపేట ఆర్ అండ్ బి ప్రధాన రహదారి రెండు వైపులా ఆక్రమణకు గురైంది. ఈ రహదారి వెంట నివాస గృహాల వారు ఆర్ అండ్ బి రహదారిని ఆక్రమించి ఏర్పాటు చేసిన కాంక్రీట్ చప్టాల వల్ల, అలాగే రోడ్డుపై పోసిన ఇసుక గుట్టల వల్ల వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ఆర్ అండ్ బి ప్రధాన రహదారిపై రోడ్డు సగం వరకు కాంక్రీట్ చప్టాలు ఏర్పాటు చేయడం వల్ల ఎదురుగా బస్సు వస్తే కనీసం బైక్, సైకిల్ కూడా తప్పుకోలేని పరిస్థితి. గ్రామంలో ఈ చప్టాల కారణంగా ఇసుక మేటల వల్ల నిత్యం ఏదో ఒక ప్రమాదం జరుగుతూనే ఉంది. ఆర్ అండ్ బి రహదారి అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని కోడూరు గ్రామస్తులు గగ్గోలు పెడుతున్నారు. ఏదైనా జరగరాని సంఘటన జరిగితే ఆరోజు హడావుడి చేసి చేతులు దులుపుకోవడం పరిపాటిగా మారిందని స్థానికు లు విమర్శిస్తున్నారు. ప్రధానంగా విజయవాడ వైపు నుంచి వస్తుంటే మొదటి టర్నింగ్ వద్ద ఏర్పాటుచేసిన ఇసుకగుట్ట, గ్రామ మధ్యలో ముగ్గురు ఏర్పాటు చేసిన చప్టాలు అలాగే గ్రామం లోని ఎంపీపీ స్కూల్ వద్ద వేసిన చప్టా దగ్గర చుస్తే అసలు ఇక్కడ ప్రధాన దారి ఉందా? లేదా? అనే అనుమానం రాక మానదు. నిత్యం స్కూలు బస్సులు, ఉద్యోగస్తుల వాహనాలు, ఆర్టీసీ బస్సు లు, లారీలతో రద్దీగా ఉండే ఈ ఆర్ అండ్ బి రహదారిపై ఎవరికివారు రోడ్డును ఆక్రమించి చప్టాలు వేయడం, రోడ్డుపైనే ఇసుక, కంకరు గుట్టలు రోజుల తరబడి ఉంచడం వల్ల ప్రమాదాల బారిన పడే ప్రమాదం ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. మరోవైపు ఎంపీపీ స్కూల్ వద్ద కృష్ణా వాటర్ పైపు లీకేజీ కారణంగా ఆర్ అండ్ బి రహదారి ప్రమాదకరంగా మారింది. ఇప్పటికైనా ఆర్ అండ్ బి,రెవిన్యూ శాఖ అధికారులు,పోలీసులు స్థానిక పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి ఆర్ అండ్ బీ రహదారిపై వరకు వేసిన చప్టాలను తొలగించి వాహనదారులను ప్రమాదాల బారినుంచి కాపాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# రాజధానిలో అంబేద్కర్ -పూలే క్యాలెండర్ ఆవిష్కరణ





**అమరావతి, జనవరి 25 (వార్తాప్రభ) :** ప్రతీ ఏటా మాదిరిగానే ఈ సంవత్సరం ప్రతిష్టాత్మకంగా మనభూమి దినపత్రిక ప్రచురించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ -జ్యోతిరావు పూలే క్యాలెండర్: 2026ను ఏపీ రాజధానిలో ఆవిష్కరించారు. సమాచార ,పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె. ఎన్. విశ్వనాథన్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశా, సిఆర్ డిఏ డైరెక్టర్ (ప్లానింగ్ )బి .సురేష్ బాబు, సమాచార పౌర సంబంధాల శాఖ అడిషనల్ డైరెక్టర్ స్వర్ణలత చేతుల మీదుగా ఘనంగా ఈ ఆవిష్కరణను చేశారు .ఈ సందర్భంగా మనభూమి పత్రిక నిర్వాహకులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మనభూమి దినపత్రిక ఎడిటర్ పి. సత్యనారాయణ, స్టాఫ్ రిపోర్టర్లు పి. గణేష్ బాబు, పి.వర కిషోర్ , కె.వి బ్రహ్మాచార్యులు పాల్గొన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ ,గౌతమ బుద్ధుడు,మహాత్మ జ్యోతిరావు పూలే , సావిత్రి బాయి పూలే,పెరియర్ రామస్వామి లాంటి ఎందరో మహానీయులు కృషిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో ప్రతి సంవత్సరం మనభూమి దినపత్రిక అంబేద్కర్ -పూలే క్యాలెండర్ ను ప్రచురిస్తోంది. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ప్రాతిపదికపై దేశానికి అత్యున్నత రాజ్యాంగాన్ని అందించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి దక్కింది. కొందరికే విద్య పరిమితమైన నాటి కాలంలో జ్యోతిరావు పూలే ,సావిత్రి బాయి పూలేలు అందరికీ విద్య కావాలని దేశంలోనే తొలిసారిగా అనేక పాఠశాలలను స్థాపించి విద్యను అందించారు. గౌతమ బుద్ధుడు సర్వ మానవ సమానత్వాన్ని కాంక్షించి శాంతిని బోధించి జ్ఞానానికి ప్రతీకగా నిలిచారు. ఈ నేపథ్యంలో ఈ క్యాలెండర్ ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది.

# ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధం-బొడ్డపాటి దాసు

● కుంటముక్కల అంబేద్కర్ గురుకులంలో ఘనంగా జాతీయ ఓటర్స్ దినోత్సవం ● సీనియర్ సిటిజన్స్ కు ఘన సన్మానం




**జి.కొండూరు,జనవరి 25 (వార్తాప్రభ) :** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధం అని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాసు అన్నారు. ఎన్టీఆర్ జిల్లా జి కొండూరు మండలం కుంటముక్కల గ్రామ శివారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల కళాశాలలో విశ్వజ్యోతి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ సంధిపాము లిల్లెమ్మ (విశ్రాంత ఉపాధ్యాయురాలు) ఆధ్వర్యంలో ఆదివారం 16వ జాతీయ ఓటర్స్ దినోత్సవ పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి విచ్చేసిన బొడ్డపాటి దాసు నిర్భయంగా కుల మత వర్గాలకు అతీతంగా, ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఎన్నికల్లో ఓటు వేస్తామని విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేయించా రు. భారత ఎన్నికల సంఘం ఆవిర్భవించిన రోజును పురస్కరించుకుని ప్రతి ఏటా ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ యువకుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటు విలువను గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకురాలు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నా రు.

**సీనియర్ సిటిజన్స్ ను ఘన సన్మానించిన లిల్లెమ్మ :** మైలవరం పట్టణంలోని గ్రంథాలయం ఆవరణలో 16వ జాతీయ ఓటర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విశ్వజ్యోతి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ సంధిపాము లిల్లెమ్మ (విశ్రాంత ఉపాధ్యాయురాలు) పలువురు సీనియర్ సిటిజన్స్ ను ఘనంగా సన్మానించారు.

# ఫిబ్రవరి 14న ఏలూరులో ఏపీ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం




**విజయవాడ,జనవరి 25 (వార్తాప్రభ) :** బెజవాడ బార్ అసోసియేషన్ న్యూ బిల్డింగులు థర్డ్ ఫ్లోర్ నందు ఏపీ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్( టెన్యూర్ ) వెల్ఫేర్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం జరిగింది. దానికి విజయవాడకు చెందిన మాజీ అధ్యక్షులు గడ్డం రాజేశ్వరరావు అధ్యక్షత వహించారు. సమావేశానికి ఉమ్మడి 13 జిల్లాల ఏపీపీలు పీపీలు స్పెషల్ పీపీలు భారీగా హాజరై, టెన్యూర్ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియ చేశారు. దానికి సంబంధించి కొన్ని తీర్మానాలు చేసుకోవడం జరిగింది. మరల తర్వాత సమావేశం ఫిబ్రవరి 14వ తేదీన ఏలూరులో పెట్టి అక్కడ నూతన కమిటీని ఎన్నుకోవడానికి తీర్మానం చేశారు. అలాగే సభ్యుల యొక్క వేతనం ప్రస్తుతం ఉన్న దానికంటే ఎక్కువగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవడానికి నూతన కమిటీకి కార్యాచరణ చేయడానికి నిర్ణయం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు తీగల దుర్గా ప్రసాద్, మాజీ అధ్యక్షులు సూదులకుంట శివరామకృష్ణ అలాగే నరసరావుపేటకు చెందిన డివిఎస్ ప్రసాద్ తాడేపల్లిగూడెం చెందిన కేశవరామ కృష్ణ అలాగే గీత పూర్ణిమ మరియు గుమ్మడి అనిత తదితరులు హాజరైనారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమాచార హక్కుల కమిషన్ కు కమిషనర్ గా నియామకులైన ఫెడరేషన్ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ ఫెడరేషన్ అధ్యక్షులు మరియు బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు అయిన ఏకే భాషా మరియు రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ టెన్యూర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అయిన గడ్డం రాజేశ్వరరావు మరియు బెజవాడ బార్ మాజీ అధ్యక్షులు మట్ట జైకర్ ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా పిఎస్ నాయుడు మాట్లాడుతూ తన వంతు కృషి చేస్తానని ఎటువంటి సమస్యలు ఉన్న తాను వచ్చి సంఘానికి తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన సభ్యులందరూ నాయుడు ని ప్రశంసించినారు.

# ఎడారిలో దప్పిక తీర్చే ఒయాసిస్సులు వలె పేద విద్యార్థులకు ఆర్థిక వెన్నుదన్ను మన కోపా ట్రస్ట్



**విస్సన్నపేట,జనవరి 25 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో 20 సంవత్సరాలుగా కాపు అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ ఎయిడ్ ఫర్ ఫోర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెరిట్ విద్యార్థులకు అందించే ఉపకార ప్రోత్సాహాలు ఎడారిలో దప్పిక తీర్చే ఒయాసిస్ ల వలె వెన్నుదన్నుగా ఉంటున్నట్లు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు సర్వత్రా అనుకుంటున్నారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో 248 మంది మెరిట్ విద్యార్థిని విద్యార్థులకు 9, 51 వేల రూపాయలను అందిస్తున్నట్లు కోపా డైరెక్టర్ మరియు కోశాధికారి టి నరేంద్రబాబు తెలియజేశారు. 114 మందికి నాలుగు లక్షల ముప్పై మూడు వేల రూపాయలు కృష్ణదేవరాయ పేద బలహీన వర్గాల సహాయనిధి గుంటూరు వారి సౌజన్యంతో మిగిలిన సొమ్ము కోప ట్రస్ట్ ఆధ్వర్యంలో వెరసి పంపిణీ చేసినట్లు టి నరేంద్రబాబు చెప్పారు. 400కు పైగా అప్లికేషన్ స్క్రూట్నీ ద్వారా మెరిట్ విద్యార్థులను కమిటీ సెలెక్ట్ చేయటం జరిగిందని గత 19 సంవత్సరాల గా 3560 విద్యార్థిని విద్యార్థులకు 91,57,000 రూపాయలను అందించామని చెప్పారు. దాతల సహకారంతో పాటు గతంలో లబ్ధి పొందిన అలనాటి విద్యార్థులు సహాయ సహకారాలతో ముందుకు వెళుతున్నట్లు నరేంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ కోపా ట్రస్ట్ డాక్టర్ బండి గోపాలరావు, గౌరవ అతిథి తులసి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ తులసి రామచంద్ర ప్రభు, ముఖ్య అతిథి రామిశెట్టి వీరాస్వామి తదితరు లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వాహిని విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఆర్ నాగేంద్రబాబు కు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వికాస్ విద్యాసంస్థల అధినేత నరేడ్ల నర్సిరెడ్డి, రెడ్డిగూడెం వికాస్ ప్రిన్సిపాల్ డిఎస్ఆర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సర్పంచులకు ఘన సన్మాన..





**ఎల్బీనగర్,జనవరి 25 (వార్తాప్రభ) :** స్థానిక రాజరాజేశ్వరి గార్డెన్స్‌లో రాష్ట్ర మున్నూరు కాపు సర్పంచుల సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తంరావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో వివిధ జిల్లాల నుంచి గెలుపొందిన సర్పంచులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం డైరీలు, క్యాలెండర్లను రాజకీయ ప్రముఖులు ఆవిష్కరించారు. సమాజ సేవలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలని నాయకులు పిలుపునిచ్చారు.

# సర్వీస్ రోడ్లపై పండ్ల బండ్ల వాహనదారుల ఇక్కట్లు..

-కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి.



**ఎల్బీనగర్,జనవరి 25 (వార్తాప్రభ) :** ఆటోనగర్ వద్ద జాతీయ రహదారులకు అనుసంధానంగా ఉన్నసర్వీస్ రోడ్లపై అక్రమంగా ఏర్పాటు చేసిన పండ్ల బండ్ల వల్ల వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రమాదాల ముప్పు పెరుగుతోందని కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ట్రాఫిక్ అధికారులతో మాట్లాడి వెంటనే పండ్ల బండ్లను తొలగించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఆక్రమణలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# లౌకిక రాజ్యాంగ పరిరక్షణకు విద్యార్థులు నడుం కట్టాలి - దోనేపూడి శంకర్



**విజయవాడ, జనవరి 25 (వార్తాప్రభ) :** భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు లౌకిక వ్యవస్థ పునాది అని భిన్నత్వంలో ఏకత్వం గల భారతదేశంలో కులాలకు మతాలకు అతీతంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం భారతీయులందరికీ పవిత్ర గ్రంథం అని ఆ గ్రంథాన్ని అందరూ కాపాడుకోవాలని "సామాజిక న్యాయం రాజ్యాంగ స్ఫూర్తి' అనే అంశంపై జరిగిన వ్యాసరచన పోటీలను వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో గ్రంథాలయ కమిటీ అధ్యక్షులు దోనేపొడి శంకర్ ప్రారంభిస్తూ పై విధంగా అన్నారు. పోటీల్లో 200 మందికి పైగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు విజేతలకు. రిపబ్లిక్ దే సందర్భంగా రేపు ఉదయం 10 గంటలకు హనుమంత రాయ గ్రంథాలయం వద్ద జరిగే జాతీయ పతాకావిష్కరణ అనంతరం విజేతలకు బహుమతి ప్రధానోత్సవం అతిథుల చేతుల మీదుగా జరుపబడుతుంది. హనుమంతరాయ గ్రంథాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ గారు మరియు కోశాధికారి వెలగపూడి బుజ్జి మరియు సహాయ కార్యదర్శ కాగితాల రాజశేఖర్ గ్రంథాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు డోగిపర్తి శంకర్రావు తదితరులు పర్యవేక్షించారు ఈ సందర్భంగా ఎస్టియు ఉపాధ్యాయ సంఘ నాయకులు సింహాద్రి మస్తాన్రావు బృందం పోటీలను నిర్వహించారు న్యాయ నిర్ణేతలు గా సాశ్రీ, కలిమి శ్రీ. పొట్లూరి సుబ్బారావు చక్రవర్తి తదితరులు వ్యవహరించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188